


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 292

ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. చవితి రా.11.21, అశ్వని ఉ.8.02, వర్జ్యం సా.5.03 నుంచి 6.30 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.22 వరకు

# నేడు అమెరికాకు మోడీ

## న్యూయార్క్‌లో మోడీ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్

- అమెరికాలో మోడీ ఈవెంట్‌కు ఘనంగా ఏర్పాట్లు
- ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ ప్రకటన
- ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్ నిర్వహణ
- విశిష్ట ప్రదర్శనలు చేయనున్న 117 మంది కళాకారులు
- ఈవెంట్‌కు సెలబ్రిటీలు, 14 వేల మంది ప్రవాసులు హాజరయ్యే అవకాశం



6 లో

అమెరికాలోని న్యూయార్క్‌లో సెప్టెంబర్ 22న మోదీయూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తున్నట్లుగా ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ ) పేర్కొంది. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదిక కానుంది.

### జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్న

# మూడు కుటుంబాలు

- వారసత్వ రాజకీయాలకు ప్రజలు ముగింపు పలకాలి
- జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్న సైనికులు
- కశ్మీర్ యువత చేతుల్లో తుపాకులు నేడు లేవు
- వారి నుంచి రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు ఇచ్చిన ఘనత మోడీది
- జమ్మూ కశ్మీర్ ఓ ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా

జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జమ్మూలో మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.



6 లో

### వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేందుకు

# యువత కీలక పాత్ర పోషించాలి

- విఐటి.ఏపీ. స్నాతకోత్సవంలో పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్
- ఘనంగా వి.ఐ.టి ఏ.పి విశ్వవిద్యాలయంలో నాల్గవ స్నాతకోత్సవం



2 లో

# జపాన్‌కు భారీ వరద ముప్పు



6 లో

- ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ
- సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు ఆదేశాలు

ఈ ఏడాది ఆరంభంలో సంభవించిన భారీ భూకంపం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జపాన్ మరోసారి ప్రకృతి ప్రకోపం చూపిస్తోంది. గత కొన్ని రోజులుగా అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# తిరుమలకు పూర్వ వైభవం

- తప్పు చేసినవారిని వదిలిపెట్టం
- చరిత్ర హీనులుగా మిగిలేలా శిక్షిస్తాం
- వేగంగా విచారణ
- మీడియాతో బాబు చిట్ ఛాట్

తిరుమల పవిత్రతకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సచివాలయంలో శనివారం మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. తిరుమలకు 200 ఏళ్ల పైబడిన చరిత్ర ఉంది. ఇంట్లో స్వామి వారి లడ్డూ ఉంటే ఇళ్లంతా ఘుమఘులాడే వాసన వచ్చేది. అంతటి పవిత్రత, విశిష్టత ఉన్న లడ్డూను కల్తీ చేయడమే కాక జగన్ ఎదురుదాడి చేస్తారా? ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మార్చుకోరా..? స్వామి వారి అన్న ప్రసాదం స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు పెట్టాం.




2 లో



7 లో

## అన్నీ దేవాలయాల్లో అప్రమత్తత

- ప్రసాదం తయారీ పదార్థాల నాణ్యతపై తనిఖీలు
- సింహాచలం దేవస్థానంలో గంటా తనిఖీ

### రాజకీయాల్లో

# ఆరడుగుల బుల్లెట్

- డిప్యూటీ సీఎంగా 100 రోజుల్లో 'ఫస్ట్' మార్క్ సొంతం
- ప్రధాని మోడీ నుంచి సీఎం చంద్రబాబు వరకూ 'పవన్' మాటే
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పెద్దలందరి తలలో నాలుకలా ఎదిగిన తీరు
- జాతీయ స్థాయి సనాతన ధర్మరక్షణ బోర్డుపై పవన్ ప్రకటన

ప్రముఖసినీనటుడు, జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రిపవన్ కల్యాణ్ ప్రస్తుత రాజకీయాల్లో ఓ సంచలనం. ఆయనఏది చేసినా వివాదమే. దానికో లెక్క ఉంటుంది. మొత్తం మీద ఆయన రూటేసెపరేటు. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర శాసనసభలోఒక్క సీటూ లేకుండానే ఆనాటిఅధికార పార్టీ వైసీపీకి టార్గెట్ అయ్యాడు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయ్యారు.ప్రధానమంత్రి మోదీ మొదలు ముఖ్యమంత్రిచంద్రబాబు వరకు- అందరికీ తల్లో నాలుకయ్యారు. రాజకీయమంతా తన చుట్టూతా తిప్పుకునేస్థాయికి ఎదిగారు.



3 లో

## అంతా ఇంతే!




తప్పులు వెతకడానికి దీన్ని తెచ్చా సార్

### ఢిల్లీకి ఆరో

## సీఎంగా ఆతిశీ



- సీఎంతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం
- ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా

వివరాలు-6లో

### పెట్టుబడిదారులతో ప్రభుత్వం చర్చించేందుకు

# కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు

- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం
- విజయవాడలో నిర్వహించిన సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన పారిశ్రామిక వేత్తలు




6 లో

# పారదర్శకతను పరిహాసం చేస్తున్న 'సెబీ'

- వారి చర్యలు జవాబుదారీతనానికి చెక్
- ఛైర్‌పర్సన్ ఆస్తుల వివరాలు వెల్లడించలేమన్న సెబీ
- సెబీ ప్రకటనపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం

సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్కు, ఆమె కుటుంబ సభ్యులకు చెందిన ఆస్తుల, ఈక్విటీల వివరాలు ప్రభుత్వానికి, సెబీ బోర్డుకు తెలియవా? ఒక వేళ తెలిసి ఉంటే, ఆ వివరాలు వెల్లడించాలి' అని కోరుతూ, రిటైర్డ్ కమొడోర్ లోకేశ్ బాత్రా సమాచార హక్కు (స.హ.) చట్టం కింద సెబీకి పిటిషన్ దాఖలు చేశారు.



6 లో

### విధుల్లోకి

## చేరిన డాక్టర్లు



6 లో

- వెలుగులోకి సందీప్ ఘోష్ మరిన్ని పాపాలు
- గత 42 రోజులుగా ఆందోళనలు చేస్తున్న జూడాలు
- మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై పలు ఆరోపణలు
- ఆర్జీకార్ వైద్య కళాశాలలోని ఔషధాల కొనుగోళ్లలో అవకతవకలు గుర్తించిన సీబీఐ

## వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేందుకు యువత కీలక పాత్ర పోషించాలి




తుళ్లూరు మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్, అమరావతిలోని విఐటి-ఏపి విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవం శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్. ఎస్. అబ్దుల్ నజీర్, గౌరవ అతిధిగా . అంజద్ ఖాన్ పటాన్ (వైస్ ప్రెసిడెంట్ మరియు సెంటర్ హెడ్, బోష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్, హైదరాబాద్) హాజరయ్యారు. విఐటి విశ్వవిద్యాలయ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధి ఆంధ్ర ప్రదేశ్ గవర్న ర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ వికసిత్ భారత్2047 యొక్క లక్ష్యాన్ని సాధించటంలో యువత పాత్ర కీలకమని తెలియచేసారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థులుగా, దేశ నిర్మాణం మరియు అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. ఈ నాల్గవ స్నాతకోత్స వంలో పట్టభద్రులయిన విద్యార్థులను అభినందిం చారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అనేక నైపుణ్యా భివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలను కొని యాడారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో జూనియర్ కళాశాలలో చదివి మొదటి స్థానంలోనిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఉచిత విద్య మరియు వసతి సౌకర్యాలను అందించే స్టార్స్ పథకం చాలా గొప్ప కార్యక్రమమని తెలియచేసారు. గౌరవ అతిధి శ్రీ. అంజద్ ఖాన్ పటాన్ (వైస్ ప్రెసిడెంట్ మరియు సెంటర్ హెడ్, బోష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్, హైదరాబాద్) మాట్లాడుతూ కష్టపడి, అంకితభావంతో పని చేసే విద్యార్థులు సవాళ్లు, సమస్యలు ఎదురైనా వాటి నుండి తమ విజయాలకు బాటలు వేసుకొని జీవితంలో అభివృద్ధి చెందుతారని, స్నాతకోత్సవం అనేది అంతం కాదని అది నిరంతర అభ్యాసానికి నాంది అని తెలియచేసారు. విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి-ఏపి విశ్వ విద్యాలయంలో స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# తిరుమలకు పూర్వ వైభవం

**● తప్పు చేసినవారిని వదిలిపెట్టం ● చరిత్ర హీనులుగా మిగిలేలా శిక్షిస్తాం**

**● వేగంగా విచారణ ● మీడియాతో బాబు చిట్ చాట్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల పవిత్రతకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సచివాలయంలో శనివారం మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. తిరుమలకు 200 ఏళ్ల పైబడిన చరిత్ర ఉంది. ఇంట్లో స్వామి వారి లడ్డూ ఉంటే ఇళ్లంతా ఘుమఘులాడే వాసన వచ్చేది. అంతటి పవిత్రత, విశిష్టత ఉన్న లడ్డూను కల్తీ చేయడమే కాక జగన్ ఎదురుదాడి చేస్తారా? ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మార్చుకోరా..? స్వామి వారి అన్న ప్రసాదం స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు పెట్టాం. తిరుమల శ్రీవారి విషయంలో నేను ఒకటికి పదిసార్లు ఆలోచిస్తా. స్వామివారి విషయంలో అపచారం తలపెట్టే మాటలు పొరపాటున కూడా చేయం. వాస్తవాలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనే బాధ నాకూ ఉంది. అలాగని గత పాలకులు చేసిన దుర్మార్గాలు చూస్తూ ఊరుకోవాలా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

ఎవ్వరినీ వ్దిలేది లేదు : కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైందని చెబుతూ.. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు చంద్ర్బాబు. వారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో లడ్డు తయారీ అపవిత్రంగా మారిందని, తయారీ పక్రియలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై తాము సీరియస్ గా విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందన్నారు. తిరుమల పవిత్రత కాపాడే




విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్ లతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని భక్తులకు ఆయన హామీ ఇచ్చారు.

## పెట్టుబడిదారులు నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తాం




**● 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం**

**● విజయవాడలో నిర్వహించిన సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేష్ ● ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన పారిశ్రామికవేత్తలు**

విజయవాడ: పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడలోని తాజ్ వివాంత హోటల్ లో భారత పరిశ్రమల సమాఖ్య () ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి వారు ఏం ఆశిస్తున్నారో ఈ సదస్సులో చర్చించడం జరిగింది. ఇందుకోసం కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చు. కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలి. ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు, ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

**వైకాపా నిర్ణయాల వల్ల దేశానికే చెడ్డపేరు వచ్చింది**

గత ప్రభుత్వంలో తీసుకున్న పీపీఏల రద్దు నిర్ణయం వల్ల కేవలం రాష్ట్రమే కాకుండా దేశం కూడా నష్టపోయింది. రాబోయే రోజుల్లో అది జరగకూడదు. రెన్యువబుల్ ఎనర్జీలో గతంలో ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టారు. వైకాపా ప్రభుత్వం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దేశానికే చెడ్డపేరు వచ్చింది. అది జరగకూడదని కన్సల్టేటివ్ ఫోరమ్ ఏర్పాటుచేస్తాం. మేం లీడ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వంతో కూడా కలిసికట్టుగా చర్చించి అవసరమైతే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది.

***20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం***

రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. దానికి కావాల్సిన రాయితీలు ఇవ్వడంతో పాటు, మౌలిక సౌకర్యాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు కూడా సానుకూలంగా స్పందించారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారికి రావాల్సిన రాయితీలు, వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తామని వారికి హామీ ఇచ్చాం. గతంలో టీడీపీ హయాంలో ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు ఉండేది. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఉండేది. గత ప్రభుత్వం ఈడీబీని మూసేసింది. మూసేసిన ఈడీబీని పునరుద్ధరించాం. ఈడీబీలో పనిచేసినవారందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. వారందరూ ఈడీబీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక యంగ్ ఐఏఎస్ ఆఫీసర్ ను కూడా ఈడీబీ సీఈవోగా నియమించడం జరిగింది.

**నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం**

రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలని సమావేశంలో మంత్రి నారా లోకేష్ కోరారు. విశాఖను ఐటీ హబ్ గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటుచేస్తామన్నారు. నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

## వంద రోజుల్లో అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం

**● బాధ్యతాయుతంగా ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ● కమీషన్ల కోసమే వైసీపీ నేతలు టీటీడీ లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు ● రూ. 1 కోటి 72 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సవిత**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వంద రోజుల కూటమి ప్రభుత్వం ఇటు రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమికే దక్కుతుందని మంత్రి సవిత అన్నారు. పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గుడిపల్లిలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం సోమందేపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 32లక్షల నిధులతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ గారు .అనంతరం గుడ్డం నాగేపల్లి నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకై 1 కోటి 20 లక్షల రూపాయలతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ 100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడువుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్దిని వేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వంద రోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేదల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి సవిత వివరించారు.

**కమీషన్ల కోసమే వైసీపీ నేతలు లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు**

టీటీడీ లడ్డులో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన



చర్యలు తీసుకుంటామని, ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటమాడొద్దన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీలో ప్రక్షాళన చేస్తున్నామని ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారని మంత్రి సవిత తెలియచేశారు. ఈ కార్యక్రమం టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు 25న పరిహారం అందజేత

**ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై సీఎం చంద్రబాబు సమీక్ష**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించే విషయమై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. ఆయా శాఖల అధికారులతో ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై రివ్యూ చేశారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. దీంతో ఈనెల 25 న బాధితులకు పరిహారం అందించాలని సిఎం నిర్ణయించారు. సీఎం చంద్రబాబు వరద బాధితులకు పరిహారాన్ని ప్రకటించారు. విజయవాడలో వరదకు మునిగిన ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ వారికి రూ.25వేలు, మొదటి, ఆపై అంతస్తు వారికి రూ.10 వేల చొప్పున పరిహారం అందించనున్నారు. ఇళ్లు మునిగిన వారితో పాటు, వాహనాలు దెబ్బతిన్న వారికి, పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం డబ్బులు బుధవారం అకౌంట్లలో నేరుగా ప్రభుత్వం జమ చేయనుంది. నష్టపరిహారం విషయంలో తమ పేరు నమోదు కాలేదు అనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని సిఎం అధికారులకు సూచించారు. 10 వేల వాహనాలకు గాను ఇప్పటి వరకు 6 వేల వాహనాలకు బీమా సెటిల్మెంట్ పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

## తిరుపతి లడ్డు రాజకీయాన్ని దేవుడు క్షమించడు

**● ఆలయాల పనులు రద్దు చేస్తే బిజెపి ఏం చేస్తోంది? ● మాజీ డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మాజీ మంత్రి ' కొట్టు'**



ఏలూరు, సూర్య బ్యూరో ; ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న లడ్డు రాజకీయాన్ని దేవుడు క్షమించడని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుపతి లడ్డు తయారీలో ఉపయోగించే నెయ్యి కల్తీ జరిగితే సంబంధిత బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకానీ ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆ నెపాన్ని మోపి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యుడు అన్నట్లుగా చిత్రీకరించడం తగదని సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని, నిజంగా నెయ్యి కల్తీ జరిగి ఉంటే దానిని సరఫరా చేసిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ చంద్రబాబు హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా రాజకీయ కుట్రతో మాట్లాడి ఘోరమైన తప్పిదం చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, దేవాదాయ మంత్రిగా తాను అధికారంలో ఉండగా రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మకమైన నిర్ణయాలతో దేవాదాయ శాఖను అభివృద్ధి చేశామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల కాలంలోనే దేవాదాయ శాఖ ను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. తమ హయాంలో 600 కోట్ల రూపాయలు సిజిఎఫ్ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాత ఆలయాల పునర్నిర్మాణం, నూతన ఆలయాల నిర్మాణం పనులను చేపట్టామని గుర్తు చేశారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఒకో ఆలయానికి 10 లక్షల రూపాయలు చొప్పున 4100 ఆలయాలను నిర్మాణం తల పెట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేవదాయ శాఖ సమీక్షలో గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఆలయాల నిర్మాణాల పనులను రద్దు చేయాలని చెప్పడం పట్ల కూటమిలో భాగస్వామి పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ ఎందుకు నిలదీయదని కొట్టు ప్రశ్నించారు. దేవాలయ భూముల పరిరక్షణకు దేవాదాయ చట్టంలోని 83వ సెక్షన్ సవరించి ఆస్తులకు రక్షణ కల్పించామన్నారు. నెయ్యిలో కల్తీ జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోకుండా రాజకీయం చేయాలనుకోవడం చంద్రబాబు నీచాతి నీచమైన రాజకీయాలకు నిదర్శనమని మాజీ మంత్రి కొట్టు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి 1100 కోట్ల రూపాయలు విలువైన పనులు మంజూరు చేయించానని, ప్రస్తుత ఎమ్మెల్యే వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తే బాగుంటుందని సూచించారు.

## నూజివీడును ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెడతా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నూజివీడుని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు లోని ఎం.ఆర్. అప్పారావు కాలనీలో త్రాగునీటి పైపులైన్ల నిర్మాణానికి శనివారం మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు. కూటమి వంద రోజుల పండుగ కార్యక్రమంలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంపై ముద్రించిన స్టిక్కర్ ను ప్రజల ఇళ్లకు వెళ్లి అంటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేసి, వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరునవుతానని ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా నిలబెడతానన్నారు. నూజివీడు అంతా ఒకేవిధమైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తామన్నారు. ఈ మేరకు టెండర్లు పిలిచామని, నెలరోజుల్లోగా పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడులో ఎం.ఆర్. అప్పారావు కాలనీ అతిపెద్ద కాలనీ అని, కాలనీ అభివృద్ధి కి అవసరమైన త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజ్, వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎం.ఆర్. అప్పారావు కాలనీలోని 24 రోడ్లలో 10 రోడ్లలో పైపులైన్ల ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లలో కూడా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఆర్.టి.సి. బస్ సర్వీస్ ఏర్పాటుచేస్తామని, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కాలనీలో ఆసుపత్రి నిర్మాణ పనులు నెలలోగా పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మునిసిపల్ కమీషనర్ రామిశెట్టి త్రివేణి దుర్గ, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, డీఈ లక్ష్మీనారాయణ, ప్రముఖులు బర్మా ఫణిబాబు, కాపా శ్రీనివాసరావు , తలపంటి రాజశేఖర్, చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. నూజివీడులోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కును మంత్రి పార్థసారథి కి అందించారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి విరాళం అందజేసిన మహిళలను మంత్రి అభినందించారు

## సీఎం సహాయనిధికి భారత్ బయోటెక్ విరాళం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం సహాయనిధికి భారత్ బయోటెక్ ఎండీ ఎల్లా సుచిత్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిప్రసాద్ రూ.1 కోటి, నందమూరి వెూహన కృష్ణ ఆయన కుమార్తె మోహనరూప రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి చెక్కులు అందించారు. వీరికి సీఎం కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## టీటీడీకి తెలంగాణ విజయ డెయిరీ పాల ఉత్పత్తులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానానికి నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసేందుకు తెలంగాణ పశుసంవర్ధక శాఖ విజయ డెయిరీ కంపెనీ సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ తెలిపారు. శనివారం ఒక లేఖ ద్వారా టీటీడీ కార్యనిర్వహణాధికారి జె.శ్యామలరావుకు ప్రభుత్వం తరవున ఒక ప్రతిపాదన పంపించారు. తెలంగాణ విజయ డెయిరీ కంపెనీకి దేశవ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో మంచి గుర్తింపు ఉందని, వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్ర ఉందని లేఖలో పేర్కొన్నారు. విజయ డెయిరీ ఉత్పత్తులలో నాణ్యతతో పాటు, లక్షలాది మంది పాడి రైతుల జీవనోపాధికి సంస్థ మద్దతు ఇస్తోందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి విజయ డైరీ రెడీగా ఉందని చెప్పారు. విజయ డెయిరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరలపై పూర్తి పారదర్శకత ఉంటుందన్నారు. ఆలయానికి, భక్తులకు సేవలందించేందుకు అవకాశం కల్పించాలని టీటీడీ కార్యనిర్వహణాధికారి జె.శ్యామలరావుకు రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ విజ్ఞప్తి చేశారు.

## తిరుమల లడ్డూ ప్రసాదం మీద నటుడు మోహన్ బాబు స్పందన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల లడ్డూ ప్రసాదం మీద నటుడు మోహన్ బాబు స్పందించారు. తిరుమల లడ్డు విషయంలో ఇలా జరగడం ఘోరం,అతినీచం, పాపమని అన్నారు. ఇదేగాని నిజమైతే నేరస్థులను శిక్షించాలని ఏపీ సీఎం చంద్రబాబును కోరారు మోహన్ బాబు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు పూజిస్తారన్నారు. శ్రీవారికి నిత్యం సమర్పించే పవిత్రమైన లడ్డూలలో కలిపే ఆవు నెయ్యిలో ఇతర జంతువుల కొవ్వుని కలుపుతున్నారని తెలియగానే ఒక భక్తుడిగా తల్లడిల్లిపోయానన్నారు మోహన్ బాబు. స్వామివారి దగ్గర ఇలా జరగడం ఘోరం, మహా పాపం, ఘోరాతి ఘోరం, నికృష్టం, అతినీచం, హేయం, అరాచకం . ఇదే నిజమైతే నేరస్థులను శిక్షించాలని నా ఆత్మీయుడు, నా మిత్రుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హృదయపూర్వకంగా కోరుతున్నానన్నారు.

## పలు రైళ్లు రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఒడిసాలోని బాలసోర్ వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో 300కు పైగా ప్రయాణికులు మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. అటువంటి దుర్ఘటనలు తిరిగి జరగకూడదనే ఉద్దేశంతో భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునికీకరిస్తోంది. అందులో భాగంగా అన్ని డివిజన్లలో పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పనులకు అడ్డంకి కాకుండా కొన్నిరైళ్లను రద్దు చేసింది. దాంతో పాటు కొన్నింటిని దారి మళ్లించింది. తాజాగా ఈనెల 29 నుంచి వచ్చే నెల 1 వ తేదీ వరకు కొన్ని రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 29న తిరుపతి-విశాఖపట్నం డబుల్ డెక్కర్ 30న విశాఖపట్నం-తిరుపతి డబుల్ డెక్కర్ రద్దు చేశారు. 29, 30, 1 తేదీల్లో విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నం ఉదయ్ ఎక్స్ ప్రెస్, విజయవాడ-విశాఖపట్నం-విజయవాడ రత్నాచల్ సూపర్ ఫాస్ట్, గుంటూరు-విశాఖపట్నం-గుంటూరు సింహాద్రి, విజయవాడ-రాజమండ్రి మెమూ, రాజమండ్ర-విశాఖపట్నం-రాజమండ్ర మెమూ రైళ్లను రద్దు చేశారు. దారి మళ్లించిన రైళ్లు విశాఖపట్నం-దువ్వాడ- విజయవాడ-వరంగల్-బల్లార్షకు బదులుగా విజయనగరం-రాయగడ-టిట్లాగఢ్-రాయ్పూర్-నాగ్పూర్ మీదుగా ఎనిమిది రైళ్లను దారిమళ్లించి తిప్పుతున్నారు. మరికొన్ని రైళ్లను వరంగల్, సికింద్రాబాద్ కు బదులుగా గుంటూరు, పగిడిపల్లి మీదుగా ఎనిమిది రైళ్లను దారి మళ్లించారు.

## దుర్భర పరిస్థితుల్లో నగర పసికూనలు

మురికి వాడలు, వీధులు, వలసలు, అంగవైకల్య వర్గాలకు చెందిన పట్టణ బాలలు దయనీయ స్థితుల్లో కాలం గడుపుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేయడం ప్రభుత్వాల పని తీరును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇదే విషయాలను 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫేర్స్' నివేదిక ప్రకారం పట్టణ పేద పసిపిల్లల బతుకులు కడు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, నిరు పేద నగర చిన్నారుల హక్కులకు విఘాతం కలుగుతున్నదని పేర్కొనడం గమనిస్తున్నాం. దేశంలోని 18 ఏండ్ల లోపు పిల్లలు 47.2 కోట్లు ఉండగా అందులో 12.9 కోట్ల బాలలు (34 శాతం) నగరాల్లో నివసిస్తున్నారని తెలుస్తున్నది. అసంబద్ధ పట్టణీకరణ జరుగుతుండడంతో

బాలల బతుకులు పెనం లోంచి పొయ్యిలో పడ్డట్లు అవుతున్నది. పోషకాహార లోపం, పరిసరాల అపరిశుభ్రత, బాలల హక్కులు పరిహాసం పాలు కావడం ఆదుకునే నాధులు లేక మాదక ద్రవ్యాల బారిన సహితం పడడం గమనిస్తున్నాం. నగర ఐదేళ్ళ లోపు బాలల్లో 32 శాతం వరకు తక్కువ బరువుతో(అండర్ వేయిట్), 39.6 శాతం ఎత్తు తగ్గడం (స్టంటెడ్), 21.5 శాతం నవజాత శిశువులు తక్కువ బరువుతో పుట్టడం గమనించారు. పట్టణాలు కాంక్రీట్ జంగల్స్ కావడం, గ్రీన్ స్పేస్లు కొరవడడం, గేటెడ్ కమ్యూనిటీల్లో ఖాళీ స్థలాలు తగ్గడం లాంటి కారణాలతో అన్ని వర్గాల బాలలు ఇండ్లకు మాత్రమే పరిమితం అవుతూ స్థూలకాయం, సామాజిక నైపుణ్యాల కొరత, పట్టణ కాలుష్య భూతం లాంటి సంక్షోభాల బారిన పడుతున్న చిన్నారుల బతుకులు చిద్రం కావడం గమనిస్తున్నాం. మురికి కాలువతో సహజీవనం, వీధులే తమ ఇండ్లు కావడం, వలసల బతుకులు అమానవీయంగా మారడం గమనిస్తున్నాం. నగరాల్లో ఆట స్థలాల కొరత, రోడ్లు కాలుష్య కూపాలుగా మారడం, రోడ్డు ప్రమాదాలు తరుచుగా జరగడం, అనుమతులు లేని వాహనాలు నడపడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, పేద నుస్సహాయ తల్లితండ్రులకు ఎరవేసి పసి కూనలను అక్రమరవాణా విష వలయంలో బంధించడం లాంటి సందర్భాల్లో నగర పిల్లలు ప్రమాదాల గుప్పిట్లో పడుతున్నారు, ప్రాణాలను సహితం కోల్పోతున్నారు. దుర్భర దారిద్ర్యంలో మగ్గిపోతున్న తల్లితండ్రులకు గాలమేస్తున్న నేరగాళ్లు పిల్లల్ని చెరపట్టి వెట్టిచాకిరి ఊబీలోకి నెట్టడం నగరాల్లో సర్వసాధారణం అయ్యింది. పుండు మీద కారం చల్లినట్లుగా పాఠశాలల్లో వసతుల కొరత, ఉపాధ్యాయుల అభ్యంతరకర ప్రవర్తనలు, బాలలపై నేరాలు/హింసలు దినదినం పెరగడం గమనిస్తున్నాం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో –2022 ప్రకారం 2021తో పోల్చితే 2022లో 8.7 శాతం పిల్లలపై నేరాలు పెరిగాయని, 7.5 శాతం తప్పిపోయిన పిల్లల సంఖ్య పెరిగిందనే కఠిన వాస్తవాలు పౌర సమాజాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఇటీవల విడుదలైన నివేదిక ప్రకారం దాదాపు 47,000లకు పైగా పిల్లల ఆచూకీ తెలియడం లేదని, వీరిలో అధికులు అక్రమ రవాణా శృంఖలంలో చిక్కి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఉద్యోగాల పేరిట అమ్మాయిలకా వల వేసి పడుపు వృత్తిలోకి బలవంతంగా దింపుతున్న కర్కశ మూకల కూసాలు విరగ్గొట్టాలని పౌర సమాజం కోరుతున్నది. మన బాలలకు అందించే మధ్యాహ్న భోజన పథకాల్లో పోషకాహార లభ్యత పై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థలు విఫలం కావడంతో ఉన్నత విద్య, ఉద్యోగాలకు యువత బారులు తీరడం చూస్తున్నాం. స్వేచ్ఛగా ఆలోచించడానికి సమయం ఇవ్వడం లేదు. వెట్టిచాకిరీ కోరల్లో చిక్కిన పసికూనలను గుర్తించి బడి బాట పట్టించడానికి ప్రభుకడత్వాలు పూనుకోవాలి. కోటా సంస్థల కోచింగ్ కారాగారాల్లో పిల్లల్ని బలవంతంగా చేర్పించడం, బాల్యాన్ని కాటు వేయడం, మార్కులు/ర్యాంకుల వేటలో బాలల సంపూర్ణ వ్యక్తిత్వ వికాస ఎదుగుదలకు తూట్లు పొడవడం లాంటివని మన పిల్లల వైఫల్యాలకు కారణం అవుతున్నాయి. పట్టణ బాలలు అనారోగ్యం, శిశు మరణాలు, పాఠశాల/ఆట స్థలాల సదుపాయాల కొరత, అక్రమ రవాణా, లైంగిక హింస, బాల కార్మికులు, గృహాల్లో పనులు చేయడం, వీధుల వెంట గడపడం, మాదక ద్రవ్యాల బారిన పడడం, ఇటుక బట్టీల్లో మగ్గడం, హోటళ్లలో పని చేయడం, గాజులు/టపాసుల తయారీల్లో బాల్యం గడిచి పోవడం లాంటి పలు సమస్యలకు ప్రభుత్వాలు సత్వర పరిష్కారాలను చూపించి రేపటి భారత భాగ్య విధాతలను తయారు చేద్దాం. కాసుల కక్కుర్తితో బంగారు బాల్యాన్ని చిదిమేస్తున్న కీచకులను క్షమించడం కూడా నేరమే. నేటి పట్టణ బాలభారతం రేపటి ఉజ్వల యువ భారతంగా ఎదగాలని కోరుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# టీటీడీలో రాజకీయ జోక్యం వల్లే సమస్యలు

● దేవుడండే భయం, భక్తి ఉన్న వారు పాలకమండలిలో లేరు ● గత ఐదేళ్ల కాలంలో అర్హత లేకపోయినా ఈవోగా ధర్మారెడ్డి
● వేల కోట్ల బడ్జెట్ ఉన్నా హిందువుల మనోభావాలు కాపాడటంలో విఫలం ● లడ్డు వివాదంతో నాయకుల మధ్య మాటల యుద్ధం
● ప్రసాదం పవిత్రతపై వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం

బి. వెంకట రమణ
94407 40015



పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ తయారీపై నెలకొన్న వివాదం.. చిలికి చిలికి గాలీవానగా మారింది. రాజకీయ దుమారాన్ని రేపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో నాయకుల మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది. ఆరోపణలు– ప్రత్యారోపణలకు కారణమైంది. కలియుగ వైకుంఠంలా అలరారుతున్న, సాక్షాత్ శ్రీమహావిష్ణువే కొలువుదీరిన తిరుమలపై, అక్కడి పవిత్రతపై, స్వామివారి లడ్డూ ప్రసాదంపై వివాదం చెలరేగడం అటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కోట్లాదిమంది హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం కావడం వల్ల అటు జాతీయ మీడియా సైతం దీనికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని నాసిరకంగా తయారు చేస్తోన్నారని, నాణ్యత రహితమైన వస్తువులను వినియోగిస్తోన్నారంటూ చంద్రబాబు రెండు రోజుల కిందట ఆరోపించిన విషయం తెలిసిందే. నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వాడారంటూ.. గత వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఘాటు ఆరోపణలు చేశారు. ఈ విమర్శలు– సరికొత్త వివాదానికి తెర తీసినట్టయింది. నిజానికి తిరుమల తిరుపతి దేవస్థానాలకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉంది. పేరుకు స్వతంత్ర బోర్డు ఉంటుంది కానీ.. ప్రభుత్వ కనుసన్నల్లోనే ఉంటుంది. టీటీడీ బోర్డుకు రాజకీయనాయకుల్నే చైర్మన్లుగా నియమిస్తున్నారు. సభ్యులుగా రాజకీయ నేతలు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు ఉంటున్నారు. వీరే టీటీడీని నడిపిస్తారు. ఈవోగా ఐఏఎస్ అధికారి ఉన్నప్పటికీ కీలకమైన నిర్ణయాలు రాజకీయ పరంగానే సాగుతాయి. ఎందుకంటే ప్రభుత్వం ఆగ్రహిస్తే ఈవో పదవి ఉండదు. అందుకే ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీ నేతలు చైర్మన్లుగా. సభ్యులుగా ఉంటారు. ఈవో వారు చెప్పింది చేస్తారు. ఇక్కడే అక్రమాలకు బీజం పడుతోంది.

తిరుమల తిరుపతి దేవస్థానం అంటే.. వేల కోట్ల బడ్జెట్ మాత్రమే కాదు.. కోట్లాది మంది హిందువుల మనోభావాలు కాపాడాల్సిన బాధ్యత ఉన్న సంస్థ. ఈ సంస్థకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చైర్మన్ గా వైవీ సబ్బారెడ్డి నాలుగేళ్ల పాటు ఉన్నారు. అలాగే రక్షణ శాఖలో పని చేస్తూ.. డిప్యూటేషన్ మీద ఏపీకి వచ్చిన ధర్మారెడ్డి పూర్తిగా ఐదేళ్ల కాలం అనేక సార్లు తన డిప్యూటేషన్ పొడిగించుకుంటూ తిరుమలలోనే కొనసాగారు చివరికి ఆయనకు ఈవో పోస్టింగ్ ఇచ్చారు. సహజంగానే సీనియర్ ఐఏఎస్లకు మాత్రమే ఈవో పోస్టింగ్ ఇస్తారు. అర్హత లేకపోయినా పదవి ఇచ్చారని కొంత మంది కోర్టుల్లోనూ పిటిషన్లు వేశారు. ధర్మారెడ్డి వ్యవహారశైలి... ఆయన టీటీడీలో పాతుకు పోవడంపై అనేక విమర్శలు వచ్చాయ. చివరిలో భూమన కరుణాకర్ రెడ్డిని టీటీడీ చైర్మన్ ను చేశారు. ఆయన పైనా అనేక ఆరోపణలు వచ్చాయి. మొత్తంగా ఐదేళ్ల పాటు టీటీడీ వివాదాల మయంగా మారింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం ఉత్కృష్టమైనది. భౌగోళిక గుర్తింపు ఉన్న వంటకం. ఆ లడ్డూ పవిత్రత కాపాడటానికి అత్యంత నాణ్యమైన సరుకుల్నే కొనుగోలు చేయాలి. ఇది రోజువారీ అన్న క్యాంటీన్లు లేదా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన టెండర్లు కాదు. అతి తక్కువకు ఇస్తామని టెండర్లు వేస్తే.. ఎలా ఇస్తారో ఆలోచించకుండా టెండర్లు ఇవ్వడం అనేది దుర్మార్గమైన విషయం. స్వచ్ఛమైన ఆవు నెయ్యి రూ. వెయ్యి వరకూ అవతుందని డెయిరీ నిపుణులు చెబుతారు. మరి టీటీడీ పెద్దలకు ఎందుకు తెలియలేదో కానీ. మూడు వందలకు.. నాలుగు వందలకు ఇస్తామని చెప్పగానే టెండర్లు ఇచ్చేశారు. క్క లీటర్కు వంద.. రెండు వందలు నష్టం చేసుకుని వేల లీటర్లు ఏ కంపెనీ మాత్రం సరఫరా చేస్తుంది. అత్యంత నాసిరకం.. కల్తీ నెయ్యిని సరఫరా చేసి దొరికిపోయారు. ఇది చిన్న విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలను దెబ్బతీసింది. టీటీడీలో గతంలో పని చేసిన పాలక మండళ్లు.. ఇలా రోజువారీ కొనుగోళ్లు..క్వాలిటీ అంశంలో జోక్యం చ్నేకోవు. అధికారులే అత్యంత జాగ్రత్తగా ఉంటారు. కానీ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ బోర్డు ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుని ప్రతి టెండర్ ఎవరికి దక్కాలో డిసైడ్ చేసుకుని ఆ మేరకు టెండర్లు..రివర్స్ టెండర్ల ప్రక్రియ నిర్వహించేవారన్న ఆరోపణలు వచ్చాయి. అందులో భాగంగ్గాన సామర్థ్యం లేని కంపెనీలు టెండర్లలో పాల్గొని తక్కువ ధరకు సరఫరా చేస్తామని ముందుకు వచ్చినా అంగీకరించారని అంటున్నారు. ఈ కంపెనీలకు టెండర్లు దక్కడం వెనుక కీలక పరిణామాలు ఉన్నాయని.. దర్యాప్తులో అన్నీ బయటకు వస్తాయని అంటున్నారు. టీటీడీ లాంటి ఆలయాలను నిర్వహించడం ఆషామాషీ కాదు. స్వార్థ పరుల చేతుల్లో పడితే అనేక సమస్యలు వస్తాయి. దేవుడండే భయం, భక్తి ఉన్న వారు అయితేనే సక్రమంగా నిర్వహించగలరని.. అలాంటి అధ్యాత్మక వాదులకే పాలక మండలిలో చోటు కల్పిస్తేనే పరిస్థితులు మెరుగుపడుతాయన్న వాదన వినిపిస్తోంది. తిరుమలలో శ్రీవారి ప్రసాదాల తయారీ, టీటీడీ అనుసరిస్తోన్న విధానాలపై త్వరలోనే ఓ కొత్త పాలసీని తీసుకొస్తామని నారా లోకేష్ తెలిపారు. దీనిపై ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టామని అన్నారు. రాత్రికి రాత్రి ఈ వ్యవస్థలో మార్పు రాబోదని, కొంత సమయంలో పడుతుందని వ్యాఖ్యానించారు. నెయ్యి కల్తీ జరిగిందనేది తేటతెల్లమైందని, ఇది ఆరోపణలుగా కొట్టిపారేయడానికి ఏముందని నారా లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి నిర్దుష్టమైన పాలసీని తీసుకొస్తామని చెప్పారు. జగన్ కంటే ముందు ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారని, ఎవరూ కూడా తిరుమల విషయంలో జోక్యం చేసుకోలేదని అన్నారు

# నిరుద్యోగిత రేటు నిలువరించలేని వికసిత్ భారత్

● దేశ అభివృద్ధి పై నిరుద్యోగం వల్ల సుదూర ప్రభావాలు ● 2036 నాటికి 65 శాతానికి నిరుద్యోగం చేరుకుంటుందని అంచనా
● కోవిడ్-19 లాక్డౌన్ లతో భారత ఆర్థిక వ్యవస్థ కు ఇబ్బందులు ● దేశ భవిష్యత్తు కోసం నిరంతర అప్రమత్తత అవసరం
● ఆలోచనాత్మక విధాన చర్యలే పరిష్కార మార్గాలు

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912



నిరుద్యోగం అనేది భారతదేశ ఆర్థిక రంగాన్ని సవాలు చేస్తూనే ఉన్న ఒక క్లిష్టమైన సమస్య. విభిన్న శ్రామికశక్తితో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలలో ఒకటిగా, నిరుద్యోగ రేటులో హెచ్చుతగ్గులు దేశం యొక్క అభివృద్ధి, అభివృద్ధికి సుదూర ప్రభావాలను కలిగి ఉంటాయి. ఇన్స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్మెంట్ మరియు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా రూపొందించిన ఇండియా ఎంప్లాయ్మెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం, భారతదేశం యొక్క శ్రామిక జనాభా 2011లో 61 శాతం నుంచి 2021లో 64 శాతానికి పెరిగింది మరియు 2036లో ఇది 65 శాతానికి చేరుకుంటుందని అంచనా. అయితే, 2022లో ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నమైన యువత శాతం 37 శాతానికి క్షీణించింది. స్థిరమైన ఉద్యోగ వృద్ధిని పెంపొందించడానికి మరియు దేశం యొక్క భవిష్యత్తు శ్రేయస్సును భద్రపరచడానికి నిరంతర అప్రమత్తత మరియు సమర్థవంతమైన విధాన చర్యలు కీలకం. స్వతంత్ర ఆలోచనా సంస్థ అయిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తాజా డేటా ప్రకారం, జూన్ 2024లో భారతదేశంలో నిరుద్యోగం రేటు 9.2 శాతంగా ఉంది, ఇది మే 2024లో 7 శాతం నుంచి గణనీయంగా పెరిగింది. సియంఐఈ యొక్క కన్స్యూమర్ పిరమిడ్స్ గృహ సర్వే చూపిస్తుంది జూన్ 2024లో మహిళా నిరుద్యోగం జాతీయ సగటు కంటే 18.5 శాతానికి చేరుకుంది. ఇది గత ఏడాది ఇదే కాలంలో 15.1 శాతంగా ఉంది. అదే సమయంలో, పురుషుల నిరుద్యోగం 7.8 శాతంగా ఉంది, ఇది జూన్ 2023లో 7.7 శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉంది. లేబర్ పార్టిసిపేషన్ రేటు మే లో 40.8 శాతం నుంచి జూన్ 2024లో 41.4 శాతానికి మరియు జూన్ 2023లో 39.9 శాతం నుంచి పెరిగింది, గ్రామీణ నిరుద్యోగిత రేటు మేలో 6.3 శాతం నుండి జూన్లో 9.3 శాతానికి పెరిగింది. పట్టణ నిరుద్యోగిత రేటు 8.6 శాతం నుంచి 8.9 శాతానికి పెరిగింది. లేబర్ పార్టిసిపేషన్ రేట్ అనేది మొత్తం శ్రామిక–వయస్సు జనాభాలో (15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న) పని చేసే లేదా పని చేయడానికి ఇష్టపడే, చురుకుగా ఉద్యోగం కోసం వెతుకుతున్న వ్యక్తులతో రూపొందించబడింది. కార్మిక డిమాండ్, ఉపాధి రేట్లు, మారుతున్న పోకడలు, ఈ సమస్యను పరిష్కరించడానికి ఆలోచనాత్మకమైన విధాన చర్యలను కోరుతున్నాయి. ప్రబలమైన ఆర్థిక సవాళ్లు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో స్థిరమైన వృద్ధిని నిర్ధారించడం. మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు, దేశం యొక్క ఆర్థిక స్థితిస్థాపకతను పెంపొందించడానికి ఆర్థిక కార్యకలాపాలను వైవిధ్య పరచడం యొక్క ప్రాముఖ్యతను ఇది హైలైట్ చేస్తుంది. భారతదేశంలో గత మరియు ప్రస్తుత నిరుద్యోగిత రేటు అనేది ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల ఆధారంగా మారుతున్న శాతంగా వ్యక్తీకరించబడిన క్లిష్టమైన ఆర్థిక సూచిక. ఆర్థిక మాంద్యం సమయంలో ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నప్పుడు, నిరుద్యోగం పెరుగుతుంది. దీనికి విరుద్ధంగా, ఆర్థిక వృద్ధి మరియు శ్రేయస్సు కాలంలో, ప్రజలకు అందుబాటులో ఉన్న అనేక ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగిత రేటు తగ్గుతుందని అంచనా వేయబడింది. గతంలో భారతదేశంలో నిరుద్యోగిత రేటు ను ప్రభావితం చేసిన ప్రధాన ఆర్థిక సంఘటనలు మన ఆర్థిక చరిత్రలో, అనేక ముఖ్యమైన సంఘటనలు భారతదేశంలో నిరుద్యోగ రేటును గణనీయంగా ప్రభావితం చేశాయి. గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ (2008–2009): 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం భారతదేశ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేసింది, ఇది వృద్ధి మందగమనానికి దారితీసింది మరియు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలను తగ్గించింది. 2016 లో డీమోనిటైజేషన్ అధిక–విలువైన కరెన్సీ నోట్లను రద్దు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆర్థిక అంతరాయాలను కలిగించింది, ముఖ్యంగా అనధికారిక రంగంలో, తాత్కాలిక ఉద్యోగ నష్టాలకు దారితీసింది. వస్తువులు మరియు సేవల పన్ను అమలు (2017): జీఎస్టీ యొక్క ప్రవేశం పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడానికి ఉద్దేశించబడింది, అయితే ఇది ప్రారంభంలో ఆర్థిక వ్యవస్థలో స్వల్పకాలిక అంతరాయాలను కలిగించి, వ్యాపారాలు మరియు ఉపాధిని ప్రభావితం చేసింది. కోవిడ్–19 మహమ్మారి మరియు తదుపరి లాక్డౌన్ చర్యలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపాయి, ఫలితంగా వ్యాపారాలు మూసివేయడం మరియు ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోవడంతో నిరుద్యోగం పెరిగింది. భారతదేశంలో ప్రస్తుత నిరుద్యోగిత రేటును ప్రభావితం చేస్తూ, భారతదేశం కూడా సంవత్సరాలుగా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. అధిక ద్రవ్యోల్బణం రేట్లు వినియోగదారుల కొనుగోలు శక్తిని క్షీణింపజేస్తాయి, తద్వారా వస్తువులు మరియు సేవలకు డిమాండ్ తగ్గుతుంది. ఇది వ్యాపారాలపై క్యాస్కేడింగ్ ప్రభావాన్ని చూపుతుంది, ఫలితంగా ఉద్యోగుల తొలగింపులు మరియు హైరింగ్ ఫ్రీజ్లతో సహా ఖర్చు తగ్గించే చర్యలు అధిక నిరుద్యోగిత రేటుకు దారితీస్తాయి. భారతదేశంలో అత్యధిక నిరుద్యోగిత రేటు ఉన్న రాష్ట్రం ఏది? భారతదేశంలో అత్యల్ప నిరుద్యోగిత రేటు ఉన్న రాష్ట్రం ఎలా ఉంది? డిసెంబర్ 2022 నాటికి, హర్యానా భారతదేశంలో అత్యధిక నిరుద్యోగిత రేటును కలిగి ఉంది, ఇది 37.4 శాతం. అత్యల్ప విషయానికొస్తే, అదే సమయానికి చెందిన డేటా భారతదేశంలో 0.9 శాతం వద్ద అత్యల్ప నిరుద్యోగిత రేటు కలిగిన రాష్ట్రం ఒడిశా అని సూచిస్తుంది. నిరుద్యోగిత రేటు ఖర్చులు, వృద్ధి మరియు ఉద్యోగ అవకాశాలను ప్రభావితం చేయడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక రేటు ఆర్థిక పురోగతికి ఆటంకం కలిగిస్తుంది మరియు సామాజిక అశాంతికి దారితీస్తుంది, అయితే తక్కువ రేటు అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్ మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. ఉద్యోగ కల్పన మరియు ఆర్థికాభివృద్ధికి సంబంధించిన వ్యూహాలను తెలియజేయడానికి విధాన నిర్ణేతలు దీనిని ఉపయోగిస్తారు. 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో పట్టణ ప్రాంతాలలో లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రోత్సాహకరమైన పెరుగుదలను సర్వే చూపిస్తుంది, ఇది మొదటి త్రైమాసికాల్లో 24లో 48.8 శాతం నుండి 25 యొక్క త్రైమాసికాల్లో 50.1 శాతానికి పెరిగింది. పురుషులకు ఎలెఫ్పిఆర్ 73.5 శాతం నుంచి 74.7 శాతానికి మరియు స్త్రీలకు 23.2 శాతం నుంచి 25.2 శాతానికి పెరిగింది, ఇది స్త్రీ పురుషులకు అంతా పాల్గొనే ధోరణిని సూచిస్తుంది. చివరగా, వర్కర్ పాపులేషన్ రేషియో కూడా మెరుగుపడింది, ఏప్రిల్ – జూన్ 2023లో 45.5 శాతం నుంచి ఏప్రిల్ 2024 నాటికి 46.8కి పెరిగింది. ప్రత్యేకించి, పురుషులకు వర్కర్ పాపులేషన్ రేషియో 69.2 శాతం నుంచి 70.4 శాతానికి పెరిగింది, అయితే స్త్రీలలో ఇది 21.1 శాతం నుండి 23.0 శాతానికి పెరిగింది, సర్వే ఫలితాలు చూపించాయి. గత నాలుగు త్రైమాసికాల్లో నిరుద్యోగ పోకడలు ఏప్రిల్ నుండి జూన్ 2023 వరకు, పురుషులు యుటిలైజేషన్ రేషియో 5.9 శాతం, స్త్రీలకు 9.1 శాతం మరియు మొత్తం 6.6 శాతం. జులై నుండి సెప్టెంబర్ 2023 వరకు తదుపరి కాలంలో, యుఆర్ మగవారిలో 6.0 శాతానికి కొద్దిగా పెరిగింది మరియు స్త్రీలలో 8.6 శాతానికి తగ్గింది, ఇది 21.1 శాతం నుంచి 23.0 శాతానికి పెరిగింది, సర్వే ఫలితాలు చూపించాయి. గత నాలుగు త్రైమాసికాల్లో నిరుద్యోగ పోకడలు ఏప్రిల్ నుండి జూన్ 2023 వరకు, పురుషులకు %ఖ=% 5.9 శాతం, స్త్రీలకు 9.1 శాతం మరియు మొత్తం 6.6 శాతం.

# బెంగాల్ యాంటి రేప్ బిల్ 2024

● 75 ఏళ్ళు దాటిన కూడా దేశంలో మహిళలకు చిన్నారులకు రక్షణ లేదు ● న్యాయవ్యవస్థ కూడా బలమైన తీర్పులు ఇవ్వడం లో జాప్యం ఏర్పడటం కూడా ఒక కారణం ● విడెన్స్ యాక్ట్ భారతీయ సాక్ష్య అధియాన్ 2023 గా క్రిమినల్ చట్టాలు పేరు మార్చుతూ కొన్ని మార్పులు చేర్పులు
● బెంగాల్ అపరాజిత బిల్ సవరణ చేస్తూ జీవిత కాలం శిక్ష బదులు ' మరణ శిక్ష ' చేర్చడం జరిగింది

కిరణ్ ఫిషర్
7989381219



భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటిన కూడా దేశంలో మహిళలకు చిన్నారులకు రక్షణ లేకుండా పోయింది, కన్ను మూసి తెరిసే లోపల దేశంలో ఎక్కడో అక్కడ మహిళలపై, చిన్నపిల్లల పై, వృద్దులపై, అగయిత్యాలు అక్రమ రవాణా లు, మానభంగాలు, జరుగుతూనే ఉన్నాయి, చట్టాలు ఉన్న బాధితులకు సరైన న్యాయం దక్కలేని పరిస్థితి దేశంలో మనకి కళ్ళకి స్పష్టంగా కనబడుతుంది, మరి ఎక్కడ ఉంది లోపం, న్యాయవ్యవస్థ కూడా బలమైన తీర్పులు ఇవ్వడం లో జాప్యం ఏర్పడటం కూడా ఒక కారణం గా చెప్పవచ్చు. మొన్న బెంగాల్ లో జరిగిన ట్రైనీ డాక్టర్ మీద రేప్ జరిగింది, యావత్ దేశం మొత్తం నిరసన లు వ్యక్తం చేస్తున్నారు, అయితే ఇదే క్రమంలో కేసును సుమోటో గా సుప్రీం కోర్టు స్వీకరించింది, అయితే బెంగాల్ ప్రభుత్వం కూడా ఇదే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్తగా మహిళ మరియు చిన్నారుల కోసం, ( ది అపరాజిత ఉమెన్ అండ్ చైల్డ్ (వెస్ట్ బెంగాల్ క్రిమినల్ లాస్ అమెండ్మెంట్ బిల్ 2024 ) యాంటి రేప్ బిల్ గా మరియు అన్ని కేసులకు మరణ శిక్ష %న% పనిష్మెంట్ గా పెట్టడం జరిగింది,బిల్ కూడా అసెంబ్లీ లో పెట్టీ ఆమోదించడం జరిగింది. ఇప్పుడు రాష్ట్రపతి ఆమోదం కోసం చూస్తున్నారు.

**అపరాజిత బెంగాల్ బిల్ :** గత ఏడాది కాలంలో చాలా ఏళ్లుగా ఉన్న ఐపిసి 1860 ను భారతీయ న్యాయ సంహిత 2023 గా మరియు సిఆర్పిసి 1973 గా భారతీయ నాగరిక్ సురక్ష సన్హిత 2023 గా మరియు ఎవిడెన్స్ యాక్ట్ భారతీయ సాక్ష్య అధియాన్ 2023 గా క్రిమినల్ చట్టాలు పేరు మార్చుతూ కొన్ని మార్పులు చేర్పులు చేయడం జరిగింది, అందులో శిక్షలు కూడా చేర్చడం జరిగింది, అయితే బిఎన్ఎస్ సెక్షన్ 4 శిక్షలు గురించి వివరణ చేస్తుంది, అయితే సెక్షన్ 4(బి) ప్రకారం యావత్ జీవ కారాగారం శిక్షను విధించే అవకాశం ఉంది, సెక్షన్ 64 బిఎన్ఎస్ ప్రకారం ఎవరైతే రేప్ చేస్తారో వారికి వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడం జరుగుతుంది అని బిఎన్ఎన్ఎస్ వివరణ చెప్తుంది, అందులో అంతిమంగా నేరానికి ఆఖరికి జీవిత కాలం శిక్ష వేసే అవకాశం ఉంది, అయితే దీని స్థానములో బెంగాల్ అపరాజిత బిల్ సవరణ చేస్తూ జీవిత కాలం శిక్ష బదులు ' మరణ శిక్ష ' చేర్చడం జరిగింది, సెక్షన్ 66 (బిఎన్ఎస్) ప్రకారం ఎవరైతే మానభంగం చేసే క్రమంలో బాధితురాలిని హత్య చేస్తే, ఇందులో నెరస్తునికి కనీసం 20 ఏళ్ళు తగ్గకుండా జీవిత కాలం కారాగార శిక్ష విదించబడుతుంది, దీని స్థానం లో కూడా అపరాజిత బిల్ తొలగించి దాని స్థానంలో మరణ శిక్ష ను చేర్చడం జరిగింది, సెక్షన్ 70 ప్రకారం సామూహిక మానభంగం ఒకరికన్న ఎక్కువ మంది వ్యక్తులు ఒక మహిళను మానభంగం చేసిన సందర్భాలలో ను లేక వారందరు ఒకే ఆలోచన ఉండి ఒక మహిళను మానభంగం చేసిన సందర్భాలలో అందులో ప్రతి వ్యక్తీ మానభంగం నేరానికి పాల్పడినట్టు పరిగణించ బడుతుంది, అయితే ప్రతి ఒక్కరికీ కనీసం 20 ఏళ్ళు శిక్ష తగ్గకుండా మరియు జీవిత ఖైదు విధించబడుతుంది, 70 (2) ప్రకారం 18 ఏళ్ళ కంటే తక్కువ వయస్సు ఉన్న స్త్రీ ఒకరికన్నా ఎక్కువ మంది వ్యక్తులు ఒక గుంపుగా ఏర్పడి లేదా ఒక ఉమ్మడి ఉద్దేశాన్ని కొనసాగించడం ద్వారా అలా హత్యాచారానికి గురి అయితే శిక్ష గా జీవిత ఖైదీ వేయడం జరుగుతుంది, అయితే వెస్ట్ బెంగాల్ అపరాజిత బిల్ సెక్షన్ 70(1) ను చేర్చుతూ ఎవరైతే మూకుమ్మడి గ్యాంగ్ రేప్ చేస్తారో అంటే 18 ఏళ్లకు పైబడిన మహిళలపై చేసిన వారికి కూడా మరణ శిక్ష వేయాలని చేర్చడం జరిగింది, అదేవిధంగా అపరాజిత బెంగాల్ బిల్ యాసిడ్ ఎటాక్ చేసిన వారికి మాములు శిక్షను విధించే విధంగా చేర్చారు, దానికి మరణ శిక్ష తీసివేయడం జరిగింది, అదేవిధంగా పోక్సో కేసుల్లో కూడా సవరణ చేస్తూ మరణ శిక్ష ను చేర్చారు.

**టాస్క్ ఫోర్స్ స్పెషల్ కోర్టులు:** అపరాజిత బిల్ 29 సి టాస్క్ ఫోర్స్ బృందం ను ప్రతి జిల్లా స్థాయి లో ఏర్పాటు చేయాలి అని పెట్టడం జరిగింది, రేప్ జరిగబడిన నేరాలపై విచారణ వేగవంతం కోసం. టాస్క్ ఫోర్స్ ను రూపించించడం జరిగింది, దీనినే మనం అపరాజిత టాస్క్ ఫోర్స్ అని పిలుస్తాము, దీనికి డిప్యూటీ సుపరిండెండెంట్ ఆఫ్ పోలీస్ హెడ్ గా వ్యవహించడం జరుగుతుంది, ఇందులో అందరూ ప్రభుత్వ అధికారులు కూడా టీం కి సహకరించాల్సి ఉంటుంది, లేకపోతే ఎవరైతే సహకరించరో వారికి కనీసం 6 నెలలు జైలు విధించే అవకాశం ఉంది.

బెంగాల్ బిల్ 29 ఏ ప్రకారం స్పెషల్ కోర్టు ఏర్పాటు కోసం చేర్చడం జరిగింది అయితే, మహిళపై చిన్నారులపై రేప్ కు గురి అయిన వారికి తక్షణ న్యాయం కోసం కనీసం సెషన్ జడ్జి తగ్గకుండా మరియు అదనపు సెషన్ జడ్జను ఏర్పాటు చేసే విధంగా చేర్చడం జరిగింది, అదేవిధంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ లను కూడా నియమించే విధంగా బిల్ లో 29 %దీ% చేర్చడం జరిగింది, స్పెషల్ కోర్టు లలో ఏడేళ్ళకు తగ్గకుండా ప్రాక్టీసు చేసే న్యాయవాదిని ఏర్పాటు చేసే విధంగా చేశారు, బాధితులకు న్యాయం చేయడం కోసం వీరిని మరియు కోర్టులు ఏర్పాటు చేశారు. బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 346 ను సవరణ చేస్తూ ట్రయల్ సమయాన్ని తగ్గించింది, రెండు నెలలు ఉండాల్సిన సమయం నెలకు కుదించింది, ఇప్పుడు ఈ బిల్ బెంగాల్ గవర్నర్ దగ్గర ఉన్నది దాని తరువాత రాష్ట్రపతి అనుమతి కోసం వెళ్ళడం జరుగుతుంది. ఈ విధంగా అపరాజిత బెంగాల్ బిల్ 2024 ను బెంగాల్ ప్రభుత్వం రూపొందించడం జరిగింది. అయితే మనం పైన చెప్పుకున్న ప్రకారం, దేశం లో మరణ శిక్ష విధిస్తే నేరాలు తగ్గుతాయి అని చెప్పడం కూడా పరిపాటే, ఎందుకంటె వ్యవస్థ కూడా మారాలి, మన జీవన విధానం లో మార్పులు రావాలి, భారత దేశంలో ఒకప్పుడు ఉన్న సంస్కృతి ఇప్పుడు లేదు, పొరుగు దేశాల సంస్కృతి అలవాటు చేసుకొని, ఆధునిక కాలంలో బ్రతుకుతున్నము, అని మనం అనుకుంటాం కానీ, ఒకప్పుడు ఇన్ని కేసులు నేరాలు లేవు, మనం చూస్తే గత కొన్ని ఏళ్ళ లో అంటే 2014 ను 2022 వరకు అత్యధికంగా 31 శాతం మహిళలపై, అఘాయిత్యాలు మానభంగాలు, అక్రమ రవాణా, పెరిగింది, మరి దేశంలో మహిళలకు స్వేచ్ఛ ఉందా! మరి వీటికి ప్రభుత్వాలు చేస్తున్న పరిష్కార మార్గాలు ఏమున్నాయి. దేశంలో సత్వర న్యాయం కరువు అవుతుంది, ఇప్పటి వరకు దేశంలో ఐదు కోట్ల పైనే పెండింగ్ కేసులు ఉన్నాయి, ఇంకా రోజూ రోజూ కి పెరుగుతూ పోతున్నాయి, గతంలో చూసుకుంటే హస్తినా లో గ్యాంగ్ రేప్ జరిగింది, వారికి శిక్ష వేయడానికి కనీసం 8 ఏళ్ళు పట్టింది, నేరం చేసిన తెలిసిన కూడా జాప్యం ఏర్పడటం ఎంతవరకు మంచిది, కాబట్టి, సత్వర న్యాయం కూడా ప్రజలకు కావాలి, మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు ముమ్మరం చేయాలి, పని ప్రదేశాల్లో కూడా రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అని ప్రభుత్వం నీ కొరటం జరుగుతుంది, నిజమైన భారతం అంటే ఎప్పుడైతే మహిళ స్వేచ్ఛగా అర్ధరాత్రి దాటిన తరువాత కూడా విధుల్లో ఒంటరిగా తిరుగుతుందో అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది అని చెప్పుకోవాలి.జై హింద్ జై భారత్

## ఒకే దేశం - (నాట్) ఒకే ఎన్నికలు

కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం– ఒకే ఎన్నికల విధానానికి అంగీకారం తెలిపింది. అది చట్టమై, కార్యరూపం దాల్చడానికి మొదటిగా అవసరమైన కేబినెట్ ఆమోదం పొందింది. అయితే ఈ దిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. వాస్తవ రూపం పొందాలంటే చాలా దూరం, సమయం, కృషి అవసరమౌతాయి. నిజానికి దేశమంతా, రాష్ట్రాల, స్థానిక సంస్థలు సహా ఎన్నికల్ని ఒకేసారి పూర్తి చెయ్యాలను కోవడం ఒక ఆదర్శం. అది ఆచరణ లో పెట్టడానికి మాత్రం ఇప్పుడున్న వాతావరణం గానీ, సంసిద్ధత గానీ సరిపోదు. ఉదాహరణకి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు. జమ్మూ కాశ్మీరు, హర్యానా, మహారాష్ట్ర లకు ఒకేసారి జరపొచ్చు. కానీ పండుగలు, భద్రత పేరుతో మహారాష్ట్ర ఎన్నికల్ని ఎన్నికల సంఘం వెనక్కి పెట్టింది. మూడు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకే ముప్పయి సార్లు ఆలోచించాల్సి వస్తే దేశమంతా ఒకేసారి చెయ్యగలగడం ఆలోచించగలమా? రెండోది అలా చేస్తే ఖర్చు తగ్గుతుందని అంటున్నారు. ఎలా తగ్గుతుంది? ఇప్పుడున్న యంత్రాల్ని వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరుగుతున్నప్పుడు చక్కగా తక్కువ ఖర్చుతో వాడుకోవచ్చు. అదే దేశమంతా అయితే అందుకు సరిపడా కోట్ల కొద్దీ యంత్రాల్ని సమకూర్చుకోవాలి. బలగాల్ని, సిబ్బందినీ ఎక్కువగా నియమించాలి. ఎన్నికల దశల్ని పెంచాలి. మరో వైపు పంచాయితీ ఎన్నికలకు కూడా జాతీయ అంశాలే అజెండా అవుతాయి. స్థానిక అంశాల్ని, స్థానిక పార్టీల్ని అప్రధానంగా మార్చేస్తాయి. రాష్ట్రాల్లో ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాకపోయినా, ఒక వేళ వచ్చినా కేంద్రంలో బలమైన పక్షం తలచుకున్నా రాష్ట్ర పాలనలో ఒడిదుడుకులు ఎక్కువవుతాయి. ఒక వేళ మధ్యలో ప్రభుత్వం పడిపోయి ఎన్నికలకు వెళ్తే ఆ ప్రభుత్వానికి ఐదేళ్ల ఆయుష్షు ఉండదన్న భయంతో, ఆ పరిస్థితి తప్పించడానికి పార్టీల్లో కప్పదాట్లు పెరుగుతాయి. వీటన్నింటి కన్నా ముందు ఈ విధానానికి మద్దతు దారు బీజేపీకి సంపూర్ణ ఆధిక్యం పార్లమెంటులో లేదు. మిత్రుల మధ్య కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీ తో అవసరమైన రాజ్యాంగ సవరణలు ఈ విధానానికి కావాలి. ఆ బలం ప్రస్తుతానికి పాలక పక్షానికి లేదు. సగం రాష్ట్రాల మద్దతు సాధించడం కూడా కష్టం. కాబట్టి ప్రస్తుతానికి ఒకే దేశం ఒకే ఎన్నికలకు టైమ్ నాట్ ఒకే.

డా. డొవి. జి. శంకర రావు,944083691

# తిరుపతి లడ్డూ కల్తీ చేయడం పాపం

● మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆందోళన!

న్యూఢిల్లీ : తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందంటూ వస్తున్న వార్తలపై భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులకు ప్రసాదం మీద నమ్మకం ఉందన్నారు. కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించుకోవడం కుదరలేదని, కానీ ఆలయానికి వెళ్లిన వారు ప్రసాదం తీసుకొచ్చి ఇచ్చారన్నారు. అప్పుడే తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరుగుతోందనే ఆరోపణలు గుర్తు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ కల్తీ మహా పాపమని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. కేవలం తిరుపతి ఆలయం విషయంలో మాత్రమే కాకుండా ఇంకా అనేక ఆలయాల్లో కూడా ఇలాంటి సమస్యే ఉండవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్త చేశారు. భక్తులు ప్రసాదాన్ని ఎంతో నమ్ముతారని.. అలాంటి లడ్డూని ఇలా కల్తీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రసాదంలో కల్తీ జరిగిందని తేలితే.. దీనిని అరికట్టేందుకు తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రామ్‌నాథ్ కోవింద్ అన్నారు.

**ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలి** లడ్డూ వివాదంపై బీజేపీ నాయకురాలు, కేంద్రమంత్రి శోభా కరంద్లాజే కూడా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో విచారణ జరిపించి, కఠినంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. లేకపోతే సీబీఐకి అప్పగించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. హిందువుల నమ్మకాన్ని దెబ్బ తీసిన ఇలాంటి వారిని వదిలిపెట్టకూడదని కోరారు.




# నేడు న్యూయార్క్‌లో 'మోదీ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్'

● అమెరికాలో మోదీ ఈవెంట్‌కు ఘనంగా ఏర్పాట్లు ● ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ ప్రకటన
● "ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్" నిర్వహణ ● విశిష్ట ప్రదర్శనలు చేయనున్న 117 మంది కళాకారులు
● ఈవెంట్‌కు సెలబ్రిటీలు, 14వేల మంది ప్రవాసులు హాజరయ్యే అవకాశం

న్యూఢిల్లీ : అమెరికా లోని న్యూయార్క్‌లో సెప్టెంబర్ 22న 'మోదీ%ద%యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తున్నట్లుగా ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ ) పేర్కొంది. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి దాదాపు 14వేల మంది హాజరవనుండగా, పెద్దసంఖ్యలో సెలబ్రిటీలు రానున్నారని సమాచారం. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు. ఈ ఈవెంట్‌లో "ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్" నిర్వహించనున్నామని ఈవెంట్ కీలక నిర్వాహకుడు సుహాగ్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమం కోసం రెండు వేదికలు ఏర్పాటుచేశామన్నారు. ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్, స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. మరో వేదికపై 117 మంది కళాకారుల విశిష్ట ప్రదర్శనలతో కొలీజియంలోకి ప్రవేశించిన వారిని అలరిస్తారని తెలిపారు. 30కి పైగా శాస్త్రీయ, జానపద, ఆధునిక ఫ్యూజన్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. కాగా తొలిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 2014లో మోదీ న్యూయార్క్‌లో జరిగిన



భారీ కమ్యూనిటీ సమావేశానికి హాజరయ్యారు. ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2019లో టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని NRG స్టేడియంలో జరిగిన మెగా కమ్యూనిటీ ఈవెంట్‌లో పాల్గొని ప్రసంగించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నా వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారం

● భాజపాపై రాహుల్ ఫైర్



ఢిల్లీ: అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. సిక్కులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తనపై వస్తున్న ఆరోపణలపై రాహుల్ తొలిసారి స్పందించారు. తన వ్యాఖ్యలపై కాషాయ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. "భారతలోని సిక్కు సోదరసోదరీమణులను ఒక విషయం అడగాలని అనుకుంటున్నా. నేను మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పు ఉందా..? ప్రతి సిక్కు, ప్రతి భారతీయుడూ.. తన మతాన్ని నిర్భయంగా ఆచరించే దేశం భారత్ కాకూడదా?అమెరికా పర్యటనలో సిక్కులపై నేను చేసిన వ్యాఖ్యలను భాజపా వక్రీకరిస్తోంది. ఎప్పటిలాగే అసత్యాలు ప్రచారం చేస్తోంది. నిజాన్ని సహించలేకే నా నోరు మూయించాలనుకుంటోంది. భిన్నత్వంలో ఏకత్వం, సమానత్వం, ప్రేమ భారత్‌లో ఉన్నాయి. దేశ విలువల విషయంలో నేను ఎల్లప్పుడూ గొంతెత్తుతాను" అని రాహుల్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. కాగా.. ఇటీవల రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో మత స్వేచ్ఛపైన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వాషింగ్టన్ డీసీ శివార్లలోని హెండన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. భారతీయ అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా తన ముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ.. సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా, వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకూ ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. దేశంలో రాజకీయాల కంటే మత స్వేచ్ఛపైనే పోరాటం కొనసాగుతోందన్నారు.

**జమిలి ఎన్నికలపై కమల్ హాసన్స్ కీలక వ్యాఖ్యలు** రాహుల్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా తప్పు పట్టింది. భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది. విదేశాల్లో నివసిస్తున్న సిక్కు వర్గంలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియా గాంధీ నివాసం వెలుపల నిరసన చేపట్టింది. తనపై వస్తున్న ఆరోపణలపై తాజాగా స్పందించిన రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.



# జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్న మూడు కుటుంబాలే

● వారసత్వ రాజకీయాలకు ప్రజలు ముగింపు పలకాలి ● జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్న సైనికులు
● కశ్మీర్ యువత చేతుల్లో తుపాకులు నేడు లేవు ● వారి నుంచి రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు ఇచ్చిన ఘనత మోడీది ● జమ్మూ కశ్మీర్ ఓ ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జమ్మూలో మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల( కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. "1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు" అని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. "గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయి" అని షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో (Jammu and Kashmir Assembly Elections) భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ (PM Modi) పిలుపునిచ్చారు.

# వాయుసేన తదుపరి చీఫ్‌గా అమర్‌ప్రీత్ సింగ్



ఢిల్లీ: త్రివిధ దళాల్లో ఒకటైన వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన వాయు సేనకు వైస్ చీఫ్‌గా కొనసాగుతున్నారు. వాయుసేన అధిపతిగా విధులు నిర్వర్తిస్తున్న మార్షల్ వివేక్ రామ్ చౌదరి పదవీ కాలం త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో అమర్‌ప్రీత్ సింగ్ సెప్టెంబరు 30న వాయు దళ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటన విడుదల చేసింది. 1964 అక్టోబరు 27న జన్మించిన ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ నేషనల్ డిఫెన్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1984 డిసెంబర్‌లో భారత వైమానిక దళంలో ప్రవేశించారు. దాదాపు నాలుగు దశాబ్దాల కెరీర్‌లో కమాండ్, సిబ్బంది, బోధనా, విదేశీ నియామకాలతో సహా అనేక కీలక పదవులను చేపట్టారు. అత్యంత అనుభవజ్ఞుడైన ఫ్లైయర్‌గా, ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా గుర్తింపు పొందారు. అంతే కాకుండా ఎయిర్ మార్షల్ యుద్ధ స్క్వాడ్రన్, ఫ్రంట్‌లైన్ ఎయిర్ బేస్‌కు నాయకత్వం వహించారు. నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌లో ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఫ్లైట్ టెస్ట్)గా పనిచేశారు. మాస్కోలో %మీఆ+%-29 అప్‌గ్రేడ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ బృందానికి నాయకత్వం వహించారు. స్వదేశీ యుద్ధ విమానం తేజస్ పరీక్షలను పర్యవేక్షించారు. సౌత్ వెస్టర్న్ ఎయిర్ కమాండ్‌లో ఎయిర్ డిఫెన్స్ కమాండర్‌గా, ఈస్టర్న్ ఎయిర్ కమాండ్‌లో సీనియర్ ఎయిర్ స్టాఫ్ ఆఫీసర్‌గా కీలక విధులు నిర్వర్తించారు.



# మణిపూర్ లో హై అలర్ట్

● మయన్మార్ నుంచి 900 మంది మిలిటెంట్ల ఎంట్రీ!

మణిపూర్ : హింసాత్మక ఘటనలతో ఏడాదిన్నర కాలంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న మణిపూర్ నుంచి మరో ఆందోళనకర వార్త వెలుగులోకి వచ్చింది. మయన్మార్ నుంచి 900 మందికి పైగా కుకీ మిలిటెంట్లు రాష్ట్రంలోకి చొరబడ్డారని ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారం అందించాయి. ఫలితంగా మణిపూర్లో భారీ భద్రతా హెచ్చరికలు జారీ అయ్యాయి.

**గ్రూపులుగా విడిపోయి..!** మయన్మార్ నుంచి చొరబడిన కుకీ మిలిటెంట్లు ప్రస్తుతం 30 మంది సభ్యులతో కూడిన యూనిట్లుగా విడిపోయి ప్రస్తుతం మణిపూర్లో చెల్లాచెదురుగా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. 2024 సెప్టెంబర్ 28 నాటికి మైతీ గ్రామాలపై పలు దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ నివేదికను ఉటంకిస్తూ ఓ ప్రముఖ జాతీయ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. డ్రోన్ ఆధారిత బాంబులు, క్షిపణులు, జంగిల్ వార్ ఫేర్ వాడకంలో ఈ మిలిటెంట్లకు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం. ఇంటెలిజెన్స్ నివేదికను తేలిగ్గా తీసుకోలేమని మణిపూర్ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ అన్నారు. రిపోర్ట్లో ఉన్నట్టు క్షేత్రస్థాయిలో పరిస్థితులు కనిపించనంత వరకు దాన్ని నూటికి నూరు శాతం కరెక్ట్ అని తాము నమ్ముతున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో డ్రోన్ వినియోగానికి సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ)ను భద్రతా సంస్థలు అమలు చేయలేదని కుల్దీప్ సింగ్ తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా ఈ పరికరాలను ఉపయోగించడాన్ని ఎస్ఓపీ నిషేధిస్తుంది. దక్షిణ మణిపూర్లోని భారత్ - మయన్మార్ సరిహద్దుల్లోని జిల్లాల్లోని సీనియర్ పోలీసు సూపరింటెండెంట్లందరికీ గురువారం ఇంటెలిజెన్స్ నివేదిక అందింది. మయన్మార్లోని చిన్ స్టేట్తో పాటు ఇతర రాష్ట్రాల్లోని సాయుధ గ్రూపుల మధ్య ఘర్షణల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. మయన్మార్తో భారత్ సరిహద్దును పంచుకుంటున్నందున, సరిహద్దుకు సమీపంలో కొన్ని హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. దీనికితోడు చిన్ స్టేట్ తిరుగుబాటుదారులు తమను ఆక్రమించుకున్న తర్వాత కొన్ని జుంటా దళాలు భారత్లోకి చొరబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోటాలు, ఆర్థిక ప్రయోజనాల కోసం మైతీలు, కుకీ వర్గాల మధ్య హింసాత్మక ఘర్షణలు ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ని ఏడాది కాలంగా కుదిపేస్తున్న నేపథ్యంలో తాజా పరిణామం చోటు చేసుకోవడం మరింత ఆందోళనకర విషయం. రాష్ట్రంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో అక్రమ వలసదారుల చొరబాట్లు పెద్ద ఎత్తున సాధ్యమయ్యాయి. మరోవైపు భారత సైన్యం, మణిపూర్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో, ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలోని కొండ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజెస్ (ఐఈడీ)ని ఇటీవలే అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



# పారదర్శకతను పరిహాసం చేస్తున్న 'సెబీ'

● వారి చర్యలు జవాబుదారీతనానికి చెక్ ● ఛైర్‌పర్సన్ ఆస్తుల వివరాలు వెల్లడించలేమన్న సెబీ
● సెబీ ప్రకటనపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ : 'సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్చు, ఆమె కుటుంబ సభ్యులకు చెందిన ఆస్తుల, ఈక్విటీల వివరాలు ప్రభుత్వానికి, సెబీ బోర్డుకు తెలియవా? ఒక వేళ తెలిసి ఉంటే, ఆ వివరాలు వెల్లడించాలి' అని కోరుతూ, రిటైర్డ్ కమోడోర్ లోకేశ్ బాత్రా సమాచార హక్కు (స.హ.) చట్టం కింద సెబీకి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సెబీ స్పందిస్తూ ఆ సమాచారం వ్యక్తిగతమైనదని, అవి బయటకు వెల్లడిస్తే వ్యక్తిగత భద్రతను ప్రమాదంలోకి నెట్టినట్లు అవుతుందని పేర్కొంది. ఏయే తేదీల్లో మాధబి పురి బచ్ తమ ఆస్తుల వివరాలను సమర్పించారో తెలియజేయడానికి కూడా నిరాకరించింది. లోకేశ్ బాత్రా కోరిన సమాచారం ప్రజాప్రయోజనకర అంశం కాదని, ఒక వ్యక్తి గోప్యతకు భంగం కలిగించే అంశమని సెబీ పేర్కొంది. కాబట్టి స.హ. చట్టం-2005 సెక్షన్ 8(1)(జి), 8(1)(జె) కింద వాటిని అందజేయలేమని సెబీ స్పష్టం చేసింది.

**జవ్వాబుదారీతనం లేదా?** ఈ విషయంపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ స్పందించారు. "సెబీ ఛైర్‌పర్సన్‌కి సంబంధించిన పలు వివాదాలు తలెత్తుతున్న సమయంలో, ఆమెకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి సెబీ నిరాకరించింది. ఈ చర్య అగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యింది. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అందించాలని కోరిన వ్యక్తి అభ్యర్థనను సెబీ తోసిపుచ్చి జవాబుదారీతనాన్ని, పారదర్శకతను అపహాస్యం చేస్తోంది" అంటూ జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హిండెన్బర్గ్ ఆరోపణలు** అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురికీ, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని గతంలో హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపించింది. సెబీ అధిపతి హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ సెబీ మాధబి పురి బచ్‌పై కాంగ్రెస్ పార్టీ సైతం ఆరోపణలు చేసింది. ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి పదవీ విరమణ చేసిన తరువాత కూడా మాధబి పురి సెబీ ఛైర్పర్సన్గా ఉంటూ, సదరు బ్యాంక్ నుంచి ఆదాయం పొందుతున్నారని పేర్కొంది. అంతేకాక ఆమె భర్త ధావల్ మహీంద్రా గ్రూప్ నుంచి రూ.4.78 కోట్ల ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను బచ్ దంపతులు ఖండించారు.

# జపాన్‌కు భారీ వరద ముప్పు

● ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ
● సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు ఆదేశాలు



టోక్యో: ఈ ఏడాది ఆరంభంలో సంభవించిన భారీ భూకంపం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జపాన్ (%ఱజుజుఅ%)పై మరోసారి ప్రకృతి ప్రకోపం చూపిస్తోంది. గత కొన్ని రోజులుగా అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడటంతో పాటు నదులు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణకేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. మధ్య జపాన్‌లోని నాలుగు నగరాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తున్నాయి. ఇషికావా ప్రాంతంలో కనీసం 12 నదులు నీటిమట్టాన్ని దాటి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల కారణంగా కొన్ని చోట్ల కొండచరియలు సంభవించాయి. వేలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రానున్న 24 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ చేసింది. అధికారుల ఆదేశాలతో వాజిమా నగరంలో 18వేల మంది, సుజులో 12వేల మంది, నిగాటాలో 16వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఈ ఏడాది నూతన సంవత్సరం రోజునే జపాన్‌లో 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. దాని కారణంగా 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ భూకంపానికి నోటో ద్వీపకల్పంలోని వాజిమా, సుజు నగరాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ ప్రాంతాల్లో వందలాది భవనాలు నేలకూలాయి.

# ఢిల్లీకి ఆరో ముఖ్యమంత్రిగా ఆప్ నేత ఆతిశీ

● సిఎంతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం ● ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా

న్యూఢిల్లీ : దిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆప్ నేత ఆతిశీ ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో శనివారం సాయంత్రం ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఆతిశీ ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆమెతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో ఆప్ ఎమ్మెల్యేలు ఆతిశీని సీఎంగా ఎన్నుకున్నారు. దీంతో దేశ చరిత్రలో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన 17వ మహిళగా ఆతిశీ నిలిచారు.

అత్యంత పిన్న వయసులోనే దిల్లీ ముఖ్యమంత్రిగా చేపట్టనున్న మహిళగా కూడా ఆతిశీ నిలిచారు. దిల్లీకి 15 ఏళ్ల పాటు వరుసగా షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1998 నుంచి 2013 వరకు మూడు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి ఆప్ గద్దెనెక్కింది. జాతీయ రాజకీయాల్లోకి రాక ముందు 1998లో సుష్మా స్వరాజ్ కేవలం 52 రోజుల పాటు సేవలందించారు. షీలాదీక్షిత్ సీఎంగా బాధ్యతలు చేపట్టే నాటికి ఆమె వయసు 60 ఏళ్లు. సుష్మాస్వరాజ్ 46 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆతిశీ మాత్రం 43 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అతి తక్కువ వయసులోనే ఈ పగ్గాలు అందుకున్నారు. అదే సమయంలో ప్రస్తుతం దేశంలో పశ్చిమ బెంగాల్ మినహా ఏ రాష్ట్రంలోనూ మహిళా సీఎంలు లేరు. దీంతో మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎంగా ఆతిశీ వ్యవహరిస్తున్నారు. గతంలో మెహబూబా ముఫ్తీ (జమ్మూకశ్మీర్), మాయావతి (యూపీ), రబ్రీ దేవి (బిహార్), జయలలిత (తమిళనాడు) తదితరులు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు.

**ఆతిశీ మార్లేనా సింగ్ ఫైర్‌బ్రాండే** పైకి సున్నిత వ్యక్తిగా కనిపించే ఆతిశీ మార్లేనా సింగ్ ఫైర్‌బ్రాండే. ఈ పేరుకు దిల్లీ రాజకీయాల్లో పెద్దగా పరిచయం అక్కర్లేదు. తన వాగ్ధాటితో ప్రతిపక్షాలను ముప్పుతిప్పలు పెట్టడంలో ఆమె దిట్ట. దీంతో మద్యం కుంభకోణంతో దుమ్ము కొట్టుకుపోయిన ఆప్ ప్రతిష్ఠను నిలబెట్టే బాధ్యతను పార్టీ అగ్ర నాయకత్వం ఆమె భుజస్కంధాలపై పెట్టింది. ఆప్ నేతల్లో చాలామంది జైలుకు వెళ్లడంతో సౌరభ్ భరద్వాజ్‌తో కలిసి పార్టీని ఆతిశీ ముందుకు నడిపారు. హరియాణా నుంచి దిల్లీకి రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని విడుదల చేయడం లేదంటూ ఏకంగా జూన్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఆతిశీ 1981 జూన్ 8న జన్మించారు. ఆమె పేరు మధ్యలో మార్లేనా అనే పేరు చేర్చడం వెనుక ఓ ఆసక్తికర అంశం ఉంది. ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్, త్రిప్త వాహి ప్రొఫెసర్లు. వారు కార్ల్ మార్క్స్, లెనిన్ పేర్లలోని కొన్ని భాగాలను కలిపి మార్లేనా అనే పేరును చేర్చారు. 2018 ఎన్నికల ముందు నుంచీ ఆతిశీ తన ఇంటి పేరును వాడటం మానేశారు.



# హెజ్బొల్లా టాప్ కమాండర్ హతం

● ఇజ్రాయెల్ దాడుల్లో ఇబ్రహీం అఖీల్ సహా 12 మంది మృతి
● ఇజ్రాయెల్పైకి 140 రాకెట్లు ప్రయోగించిన హెజ్బొల్లా
● ప్రతిగా భీకర దాడులతో విరుచుకుపడిన ఐడీఎఫ్



జెరూసలెం/బీరుట్: ఇజ్రాయెల్ ఆర్మీ, లెబనాన్లోని హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపు మధ్య పరస్పరం భీకర దాడులు జరిగాయి. శుక్రవారం ఉదయం దక్షిణ లెబనాన్ నుంచి హెజ్బొల్లా 140 రాకెట్లను ఇజ్రాయెల్పైకి ప్రయోగించింది. ఆ తర్వాత ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) లెబనాన్ రాజధాని బీరుట్ సహా దక్షిణాది ప్రాంతాల్లోని హెజ్బొల్లా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. దక్షిణ బీరుట్లోని ఓ స్థావరంపై జరిగిన దాడిలో హెజ్బొల్లాకు చెందిన రద్వాన్ యూనిట్ చీఫ్, టాప్ కమాండర్ ఇబ్రహీం అఖీల్ మృతి చెందాడు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇబ్రహీంతో సహా 12 మంది చనిపోగా, 66 మంది గాయపడ్డారు. హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థకు చెందిన స్థావరాల్లో దాదాపు వెయ్యి రాకెట్లను ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి తరహాలోనే ఇజ్రాయెల్పైకి మరో దాడి చేసేలా కుట్ర పన్నినందుకే ఇబ్రహీం అఖీల్ సహా ఇతర కమాండర్లు ఉన్న స్థావరాలను పేల్చేశామని వెల్లడించింది. ఇటీవల లెబనాన్ లో హెజ్బొల్లా మిలిటెంట్ల చేతుల్లోని పేజర్లు, వాకీటాకీలు, రేడియోల పేలుళ్ల నేపథ్యంలో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొన్నది. హెజ్బొల్లా మిలిటెంట్సంస్థ లక్ష్యంగా ఇజ్రాయెల్మెరుపు దాడికి దిగింది. గురువారం మధ్యాహ్నం నుంచి చేస్తున్న వైమానిక దాడిలో వంద రాకెట్ లాంచర్లలో ఉన్న వెయ్యి రాకెట్లను ధ్వంసం చేసినట్టు ఐడీఎఫ్ వెల్లడించింది. ఇజ్రాయెల్ను రక్షించేందుకు హెజ్బొల్లా మౌలిక వసతులు, సామర్థ్యాలను దెబ్బతీసేందుకు ఆపరేషన్ కొనసాగిస్తామని వెల్లడించింది.




# ఎట్టకేలకు విధుల్లోకి చేరిన డాక్టర్లు

● వెలుగులోకి సందీప్ ఘోష్ మరిన్ని పాపాలు ● గత 42 రోజులుగా ఆందోళనలు చేస్తున్న జూడాలు
● మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ పై పలు ఆరోపణలు
● ఆర్జీకార్ వైద్య కళాశాలలోని ఔషధాల కొనుగోళ్లలో అవకతవకలు గుర్తించిన సీబీఐ

కోల్‌కతా : కోల్‌కతా హత్యాచార ఘటనపై 42రోజులుగా ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు ఎట్టకేలకు విధుల్లో చేరారు. వారి డిమాండ్లకు మమతా సర్కార్ అంగీకరించడం వల్ల శనివారం ఉదయం నుంచి బంగాల్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులకు హాజరయ్యారు. అయితే అత్యవసర సేవల్లో మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఔట్ పేషెంట్ సేవలను బహిష్కరించారు. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం 7 రోజుల గడువు ఇచ్చినట్లు తెలిపిన జూనియర్ డాక్టర్లు, ఆ తర్వాత కూడా చర్యలు తీసుకోకపోతే మళ్లీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆర్‌జీ కర్ హత్యాచార ఘటనలో మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆ ఘటనతో సంబంధమున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆగస్టు 9వ తేదీ నుంచి జూనియర్ డాక్టర్లు ఆందోళనకు దిగారు. వారి ఆందోళనతో దిగొచ్చిన బంగాల్ ప్రభుత్వం రెండు దఫాలుగా చర్చలు జరిపింది. వారి డిమాండ్లలో చాలావరకు అంగీకరించింది. దీంతో జూనియర్ డాక్టర్లు శాంతించి విధులకు హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నారు.

**ఔషధాల కొనుగోళ్లలో ఆర్జీకర్ ఆస్పత్రి లోపాలు** మరోవైపు ఆర్జీకర్ మెడికల్ కళాశాల ఆర్థిక అవకతవకలపై సీబీఐ చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ అవినీతి అంతా ఇంతా కాదని తెలుస్తోంది. ఆయన హయాంలో ఆర్జీ కర్ ఆస్పత్రి ఔషధాల కొనుగోళ్లలో అనేక లోపాలను సీబీఐ గుర్తించింది. రోగులకు ఇచ్చే మందుల కొనుగోలు ఇష్టారాజ్యంగా చేశారని ఆరోపించింది. బయటి ఏజెన్సీల నుంచి ఔషధాల కొనుగోలు జరిగినట్లు పేర్కొంది. బిడ్డర్లను సాంకేతిక మూల్యాంకనం చేయడం వంటి కీలకమైన ప్రక్రియను విస్మరించినట్లు వెల్లడించింది. ప్రముఖ వైద్య సంస్థలకు ఔషధాలను సరఫరా చేసేటప్పుడు సంబంధిత నైపుణ్యం ఆధారంగా బిడ్డర్‌లను షార్ట్‌లిస్ట్ చేస్తారు. సాంకేతిక మూల్యాంకనంలో ఇది తొలి దశ. ఇక రెండో దశలో షార్ట్‌లిస్ట్ చేసిన బిడ్డర్లలో అతితక్కువ ధరను కోట్ చేసిన వారికి కాంట్రాక్ట్ ఇస్తారు. ఇదంతా సాంకేతిక మూల్యాంకన విధానం ద్వారానే జరుగుతుంది. బిడ్డర్లు సరఫరా చేసే ఔషధాలు, వస్తువులపై రోగుల ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. అయితే మూల్యాంకనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించిన సీబీఐ, సందీప్ ఘోష్ హయాంలో ఎన్నో అవకతవకలు జరిగినట్లు ఆరోపించింది.

# అసత్య ప్రచారాలు చేస్తే దేవుడే బుద్ధి చెప్తాడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి అంటూ శ్రీవారి పవిత్రతకు భంగం కలిగించేలా శ్రీవారి ప్రసాదాన్నీ అవమానపరిచేలా సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో ఈరోజు శ్రీ వాసుదేవ పెరుమాళ్ దేవదేవుని సన్నిధి అయిన మందస లో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అసత్య ప్రచారాలు చేసే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని ఆ దేవుడిని ప్రార్థించారు..

ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో దేవుని చుట్టూ అనేక రాజకీయాలు చూశాం కానీ దేవుని కేంద్ర బిందువుగా చేసుకొని రాజకీయం చేయడం మాత్రం చంద్రబాబుకే చెల్లిందన్నారు. చంద్రబాబు, లోకేష్ శ్రీవారి పవిత్రతకు భంగం కలిగించేలా గా మాట్లాడితే టిటిడి ఈవో శ్యామలరావు దీనిపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావుతీస్తుందన్నారు. జూన్ లో వచ్చిన నాలుగు ట్యాంకుల నెయ్యి నాణ్యత లేనిదని టీటీడీ ల్యాబ్స్ నిర్ధారించిన తర్వాత వాటిని వెనుకకు పంపారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో ఇదేవిధంగా 18 ట్యాంకులను నాణ్యతలేని నెయ్యి అని తేలాక వెనక్కి పంపించారు. నాణ్యత లేని ముడి సరుకులు వెనుకకు పంపించడం వాటి స్థానంలో నాణ్యత గల ముడి సరుకులను తెప్పించడం టీటీడీ లో సాధారణంగా జరిగే ప్రక్రియ. ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు వక్రీకరించి మాట్లాడుతూ శ్రీవారి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఈ మాటల ప్రభావం దాని తీవ్రత ఎంత ఉంటుందో అన్నది కనీసం ఆలోచించకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఇదే సందర్భంలో లోకేష్ మాట్లాడుతూ శ్రీవారికి నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్ట్ నందిని నెయ్యి కంపెనీ వారికి ఎందుకు ఇవ్వరన్నారు.. ఈ నందిని నెయ్యి కంపెనీ కేఎంఎఫ్ సంస్థకు అనుబంధం సంస్థ ఈ సంస్థ హెరిటేజ్ సంస్థకు అనుబంధ సంస్థగా. కాబట్టి నందిని డెయిరీకే ప్రిఫెరెన్సు ఇవ్వాలని టీడీపీ చూస్తోంది.





# గత ప్రభుత్వ బకాయిలు చెల్లించండి

● ఆర్టీసి సిసియస్ రూ:70 కోట్లు పెండింగ్ ● విజయవాడ బస్టాండులో సిసియస్ ఎంక్వరీకౌంటర్ ఏర్పాటు చేయాలి.
● ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు డిమాండ్

విజయవాడ బ్యూరో : ఏపియస్ ఆర్టీసి క్రెడిట్ కో- ఆపరేటివ్ సోసైటీ (సిసియస్) కి చెందిన డెలిగేట్లతో జెనరల్ బాడీ సమావేశం విజయవాడలో శనివారం జరిగింది. ఈసమావేశానికి హాజరైన ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ (ఇ.యు) డెలిగేట్లతో విజయవాడ పి.యన్ .బి.యస్ బస్సుస్టాండు డార్మంటరీ హాల్ లోజరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ప్రతినెలా ఉద్యోగుల నుండి జీతంలో రికవరీ అవుతున్న సిసియస్ కు చెందిన డబ్బులు గత ప్రభుత్వ హయాంలో సిసియస్ సోసైటీకి చెల్లించకుండా సుమారు రూ:70 కోట్లు పెండింగు పెట్టారని దీనిని వెంటనే వడ్డితో పాటు ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని దామోదరరావు డిమాండ్ చేసారు. సిసియస్ మేనేజింగు కమిటి గతంలో జరిగిన సిసియస్ ఎన్నికలలో ఇచ్చిన హామిల మేరకు ఉద్యోగులకు షూరిటీలు లేకుండా ఋణాలు మంజూరుచేయాలని,ఇప్పుడు ఉన్న లోన్లుతో పాటు కొత్తగా వాహనాలు కొనుగోలుకు ఋణాలు ఇస్తామన్న హామీమేరకు ఋణాలు మంజూరు చేయాలని,అన్నిజిల్లాల హెడ్ క్వార్టర్స్ లలో ఏర్పాటు చేస్తామన్న కోపరేటివ్ డిపార్టుమెంటల్ స్టోర్సు ఏర్పాటు చేసి ఇచ్చిన హామిలను అమలు చేసేలా ఈసమావేశంలో పాలకమండలిపై సభ్యులు ఒత్తిడితేవాలని నిర్ణయించారు. అలాగే ప్రస్తుతం ఇస్తున్న ఆరులక్షలు విద్యాఋణాన్ని ఎనిమిదిలక్షలకు పెంచాయని, యం.ఆర్.డి.యఫ్ లో డబ్బులకు పాత పద్దతిలోనే వడ్డి కొనసాగించేలా చూడాలని,ఇంటి ఋణాలకు బ్యాంకుల మాధిరిగా తక్కువ వడ్డీతో ఋణాలు ఇవ్వాలని,బస్సుస్టాండులో సిసియస్ ఎంక్వరీకౌంటర్ ఏర్పాటు చేయాలని,యన్టీఆర్ జిల్లాలో వరద ముంపునకు గురైన ఉద్యోగులకు తక్కువ వడ్డీతో సొసైటీ ద్వారా ఋణం మంజూరు చేయాలని,సొసైటీకి సొంత భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని తీర్మాణాలు చేస్తూ జెనరల్ బాడీ సమావేశంలో ఈడిమాండ్ల సాదనకోసం డెలిగేట్లు అందరు కృషిచేయాయని పలిశెట్టి దామోదరరావు డేలిగేట్లకు సూచించారు. ఈసమావేశంలో ఇ.యు రాష్ట్రకమిటి నాయకులు మందపాటిశంకరరావు,యస్.కె.మోహిద్దిన్,యస్.యస్.నారాయణ,చక్రవర్తి,విజయవాడ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు,పాలకమండలి సభ్యులు కోసూరి సూరేంద్ర,మాజీ పాలకమండలి సభ్యులు భాషా,మల్లయ్య రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన సిసియస్ డెలిగేట్లు పాల్గొన్నారు.

# ప్రజా వేదిక కార్యక్రమ షెడ్యూల్ ఇదే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో "ప్రజా వేదిక" కార్యక్రమంలో ఈరోజు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజి, షేక్ అబ్దుల్ అజీజ్ పాల్గొనే వినతి పత్రాలు స్వీకరించారు. ఇక 23 వ తేదీ సోమవారం జాతీయ అధికార ప్రతినిధి జీవీ.రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి , 24 వ తేదీ మంగళవారం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గుణపాటి దీపక్ రెడ్డి, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు పాల్గొనబోతున్నారు. 25 వ తేదీ బుధవారం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొని వినతిపత్రాలు స్వీకరించనున్నారు.

# తప్పు చేసినట్లు జగనే ఒప్పుకున్నారు

● వైకాపా ఎన్నికల గుర్తింపు రద్దు చేయాలి ● అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాల తయారీలో ఆవు నెయ్యికి బదులు ఇతర జంతువుల కొవ్వు పదార్థాలను వాడి కల్తీ చేసినట్లు వచ్చిన అంశాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరోక్షంగా ఒప్పుకున్నారని, ఆయన మీడియా సమావేశంలో చెప్పిన డొంక తిరుగుడు మాటలు, కల్తీ అంశాన్ని కనుమరుగు చేసేందుకు ఆయన అధికార పత్రిక మూడు పేజీలను కేటాయించి తిమ్మిని బమ్మిని చేసిన తీరే ఇందుకు నిదర్శనం అని చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజం చెప్పేవాళ్ళకు, అబద్ధాన్ని నిజంగా నమ్మించే వాళ్ళకు ఉన్న తేడా మాజీ సీఎంలో కనిపించిందని చెప్పారు. దేవదేవుని లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా ? లేదా ? ల్యాబ్ రిపోర్టు పై సమాధానం ఏమిటి ? వంటి ముఖ్యమైన ప్రశ్నలకు జవాబు చెప్పకుండా సీఎం చంద్రబాబుకు తిరుపతి పై భక్తి లేదని, వంద రోజుల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అని, బోట్లుకు ప్రకాశం బ్యారేజి దిమ్మె పగిలిపోతుందా ? అంటూ చెప్పిన డొంక తిరుగుడు సమాధానాలు, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు చెప్పిన మాటలు తన పాలనలో తప్పులు జరిగాయనేందుకు నిదర్శనంగా అభిప్రాయపడ్డారు. ఇలాంటి మహాపరాధ ఆరోపణలు వస్తే, తప్పు చేయని వాళ్ళు ఏ విచారణకైనా సిద్ధం అనాలి, మరో అడుగు ముందుకేసి విచారణ చేయాలని అధికారిక లేఖ రాయాలన్నారు. ఇవేవీ చెయ్యకుండా పరువు నష్టం దావా వేస్తానని ఒకరు, అలిపిరి అందుకే జరిగిందని మరొకడు, డైవర్షన్ పాలిటిక్స్ అని మరొకరు ఇల్లెక్కి కూతలు కూస్తే లాభం ఉండదని చెప్పారు. బాబాయ్ హత్య కేసును, కోడికత్తి కేసును ప్రత్యర్థుల పైకి నెట్టేసినట్లు లడ్డూ కల్తీ కూడా నెట్టేద్దాం అనుకుంటే, మరోసారి ప్రజలు మోసపోరని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్తీ నెయ్యి అంశంపై పూర్తి స్థాయి విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణ అనంతరం కేంద్ర ఎన్నికల కమీషన్ వైకాపా పార్టీ గుర్తింపును రద్దు చేసి , ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హత వేటు వేయాలని బాలకోటయ్య సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.

# ఏపీ సీఆర్డీఏలో గ్రీవెన్స్ డే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమైనందున రాజధాని 29 గ్రామాల్లోని రైతులు, రైతు కూలీలు 'సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే' ప్రతి శుక్రవారం తుళ్లూరు ఏపీ సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సం(ఏపీ సీఆర్డీఏ) కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు కమిషనర్ జి.సూర్య సాయిప్రవీణ్ చంద్ అధ్యక్షతన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ గ్రీవెన్స్ డేలో అమరావతి రైతులు పాల్గొని వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చని కమిషనర్ సూచించారు..



**గ్రీవెన్స్ డేకు విశేష స్పందన..** సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఆధ్వర్యంలో శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో గ్రీవెన్స్ డే జరిగింది. వివిధ విభాగాల అధికారుల సమక్షంలో జరిగిన ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు రాజధాని గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను విన్నవించుకున్నారు. రైతుల సమస్యలపై స్పందించిన అదనపు కమిషనర్ వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# టీటీడీ ఈవో ట్రాక్ రికార్డు

● తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఒక గొప్ప మెరిట్ స్టూడెంట్ ఆయన, ఎలా అంటే ఎంసెట్ లో 29th ర్యాంక్.. తర్వాత కాకినాడ JNTUలో బీటెక్ అదవగానే IIT Mumbai నుండి ఎం టెక్... క్యాంపస్ సెలెక్షన్స్ లో %దీూజూ% లో ఉద్యోగం . కొద్దిరోజుల్లోనే IES కి సెలెక్ట్ అయ్యారు. చదువే లక్ష్యం గెలవడమే తన ఆశయం అని కష్టపడితే తప్ప ఒక స్టూడెంట్ కి ఇవన్నీ సాధ్యం కాదు.కొన్నాళుAIR లో పనిచేసారు తర్వాత సౌత్ సెంట్రల్ రైల్వే కి వచ్చారు.97 లో ఐఏఎస్ కి సెలెక్ట్ అయ్యారు అదీ ఆల్ ఇండియా 34th ర్యాంక్ . సివిల్స్ లో మేథ్స్ తీసుకున్న ఈయన స్కోర్ 100/100 . ఇప్పటివరకూ ఈ ట్రాక్ రికార్డుకు చేరుకున్నవాళ్ళు లేరు. అసోంలో పనిచేసారు తర్వాత ఆంధ్రప్రదేశ్ కి వచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైజాగ్ కలెక్టర్ గా పనిచేసి తర్వాత హైద్రాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ గా చేసారు. ఆ తర్వాత కమర్షియల్ టాక్స్ కమిషనర్ గా చేసారు. వైజాగ్ కలెక్టర్ గా చేస్తునప్పుడు జెనిరిక్ మెడిసిన్స్ మీద అవగాహన పెంచి అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తే 3 లక్షల ఇంజెక్షన్ 70 వేలకి వచ్చింది అప్పుడు. ఆయన వాటికి "జీవనాధార" అని పేరు పెడితే తర్వాత రోజుల్లో ఆయుష్ అయ్యింది. ఇండియా లో బయోమెట్రిక్ రావడం కోసం కష్టపడ్డారు ఎందుకంటే రిమోట్ ఏరియాలో స్కూల్స్ లో అటెండెన్స్ మానిటర్ చెయ్యడం కోసం. ఇంతటి విజయాలని తన ఖాతాలో గర్వం గా వేసుకున్న వ్యక్తి అతి సామాన్యం గా కనిపించే J.శ్యామలరావు గారు టీటీడీ ఈవో. ఇవి తెలిసిన తరువాత లడ్డూ తయారీలో జరిగిన కల్తీపై ఇచ్చిన నివేదికపై ఎవరికైనా సందేహాలు ఉంటాయా?

# అన్నీ దేవాలయాల్లో అప్రమత్తత

● ప్రసాదం తయారీ పదార్థాల నాణ్యతపై తనిఖీలు ● సింహాచలం దేవస్థానంలో గంటా తనిఖీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తిరుమల లడ్డూ సంఘటన నేపథ్యంలో అన్ని దేవాలయాలు అప్రమత్తం అయ్యాయి. అక్కడి నిత్యాన్నధానం, ప్రసాదం తయారీకి వినియోగించే ఆహార పద్దార్థాలను అక్కడి అధికారులు, పాలకవర్గ సభ్యులు, శాసన సభ్యులు తనిఖీ చేస్తున్నారు. ఆ పదార్థాలను సరఫరా చేస్తున్న సంస్థల నిబద్దత, సీనియార్టీల వివరాలను సేకరిస్తున్నారు. అంతే కాకుండా రికార్డులను తనిఖీ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే టెండర్లు పొందిన సంస్థలైతే అవి సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలను మరోసారి పరిశీలిస్తున్నాయి. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాకయణ ఆదేశాల మేరకు దేవాలయాల సిబ్బంది, అధికారులు వీటిని తనిఖీ చేస్తుంటే, టీడీపీ నుంచి వచ్చిన సూచనల మేరకు ఆయా ప్రాంతాల శాసన సభ్యులు తమ పరిధిలోని దేవాలయాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. తిరుమల తరువాత ప్రాధాన్యత కలిగిన దుర్గా మల్లేశ్వర అమ్మవార్ల దేవాలయం, ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం వంటి దేవాలయాల్లో శనివారం తనిఖీలు జరిగాయి. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు తన నియోజకవర్గం పరిధిలోని సింహాచలం దేవస్థానంలో లడ్డూ తయారీ సెంట్రల్ స్టోర్, ప్రసాదాలను శనివారం తనిఖీ చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో దేవస్థానానికి కొనుగోలు చేసిన సరుకుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. టెండర్ల ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నెయ్యి కొనుగోలుపై రికార్డులను పరిశీలించారు. గుమాస్తాలు ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు దేవస్థానం అధికారులు సమాధానాలు చెప్పారు. కిలో నెయ్యి 385 రూపాయలుకు కొనుగోలు చేయడంపై ఎమ్మెల్యే ఆశ్చర్యం, అనుమానం వ్యక్తం చేశారు. ఇంత తక్కువ ధరకు ఎలా కొనుగోలు చేశారంటూ ప్రశ్నించారు. గతంలో పంపిణీ చేసిన విశాఖ డైరీ నెయ్యిని ఎందుకు నిలిపివేశారంటూ నిలదీశారు. మార్కెట్ లో కిలో నెయ్యి ధర కనీసం ఆరు వందలుంటే ఇంత తక్కువ ధరకు ఎలా కొన్నారని ప్రశ్నించారు. ధర తగ్గితే చాలా..! నాణ్యత, కొలతలు చూసుకోవలసిన అవసరం లేదా ? అంటూ నిలదీశారు. మీరెప్పుడైనా దేవస్థానానికి వచ్చి సరుకులు తనిఖీ చేశారా అంటూ ఆహార భద్రత శాఖ అధికారులను ప్రశ్నించారు. నాణ్యత ప్రమాణాలకు సంబంధించి తీసుకున్న పత్రాలను దేవస్థానం సిబ్బంది చూపించే ప్రయత్నం చెయ్యగా ఎమ్మెల్యే తోసిపుచ్చారు. సర్టిఫికెట్లు ఎలా వస్తాయో ఎవరికి తెలియదు ! అంటూ అసహనం వ్యక్తం చేశారు. రిజిష్టర్ కి అనుగుణంగా నెయ్యి స్టాక్ కి లెక్కించి వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. నెయ్యితో పాటు కొన్ని సరుకులను తూకం వేయించి బరువును తనిఖీ చేసారు. అన్నింటి శాంపిల్స్ ను టెస్టుకు పంపించారు. వంటశాలకు వెళ్లి లడ్డూ, పులిహోర ప్రసాదాల తయారీని పరిశీలించారు. లడ్డూ నెయ్యి వాసన రావడం లేదన్నారు. లడ్డూ, పులిహోర రుచిచూశారు. అన్నదానంలో భోజనం చేసి రుచి బాగుందంటూ మెచ్చుకున్నారు. విజయవాడ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో జరుగుతున్న నిత్య అన్నధానం, ప్రసాధాల తయారీ ప్రాంతాల్లోని పరిస్థితులను అధికారులు పరిశీలించారు. అయితే ప్రస్తుతం సరఫరా జరుగుతున్న ఆహార పదార్థాలన్నీ గత ప్రభుత్వంలో టెండర్లు ఖరారు అయినవేని రికార్డులను బట్టి తెలుస్తోంది. మార్కెట్ రేట్ కంటే తక్కువ ధరకు కంట్రాక్టర్లు ఎలా సరఫరా చేస్తున్నారు? వాటి నాణ్యతలను అధికారులు పరిశీలన చేస్తున్నారు. లోపాలు ఉంటే ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతాయని సిబ్బంది చెబుతున్నారు.

# జనసేనలో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆదివారం జనసేన పార్టీలో చేరనున్నారు. ఆయనతో పాటు వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన గూటికి చేరనున్నారు. 2019 ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుంచి రోశయ్య గెలుపొందారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ స్థానానికి ఆయన పోటీ చేసి ఓటమి పాలయ్యారు. గత ఎన్నికలో తాను ఎంపీగా పోటీ చేయలేనని రోశయ్య వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు వివరించినా, అక్కడి నుంచే పోటీ చేయాలని ఆదేశించారు. మరో మార్గం లేక రోశయ్య గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికలలో రోశయ్య పెద్దగా ప్రచారం కూడా చేయలేదు. అనుకున్నట్టుగా టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచారు. ఫలితాల తరువాత నుంచి రోశయ్య వైసీపీకి దూరంగానే ఉంటున్నారు. నెల రోజుల క్రితమే ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. ఇటీవలనే జనసేనాని పవన్ కళ్యాన్ ని కలిశారు. కాపు సామాజికవర్గంలో మంచి పట్టు ఉన్న రోశయ్య కు మంచి పట్టు ఉన్నది. ఆయన మావగారు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీగా ఉన్నారు. ఎన్నికల తరువాత నుంచి ఆయన కూడా వైసీపీకి దూరంగా ఉన్నారు. కాగా రోశయ్య వియంకుడు రవిశంకర్ కూడా వైసీపీ నుంచి శాసన సభ్యునిగా గత ఎన్నికలో గెలిచారు. ఇప్పుడు ఆయన కూడా రోశయ్యతో జనసేనలో చేరుతున్నారు.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

● పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై రౌడీషీట్స్ ● దాడికి గురైన డ్రైవర్ను పరామర్శించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తమ సిబ్బందిపై దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. నిందితులపై పోలీస్ శాఖ సహకారంతో రౌడీ షీట్స్ తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు. దుండగుల చేతిలో దాడికి గురై తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుషాయిగూడ డిపో డ్రైవర్ దారవత్ గణేష్ను వీసీ సజ్జనర్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును ఆయనను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ కు టీజీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. డ్రైవర్కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అఫ్జల్ గంజ్ నుంచి ఘట్కేసర్కు వెళు_న్న రూట్ నంబర్ 231/1 మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్ గణేష్పై దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. ఎలాంటి తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి సీటులో కూర్చున్న డ్రైవర్ను అసభ్యపదజాలంతో దూషిస్తూ ఆరుగురు తీవ్రంగా కొట్టారు. డ్రైవర్ గణేష్ కు తీవ్ర గాయలవడంతో డ్రైవర్ అపస్మారక స్థితలోకి వెళ్లిపోయారు. వెంటనే ఆయనను తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రికి తరలించారు. ఉస్మానియా యూనివర్శిటీ వై జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిందీ ఘటన. ఈ ప్రమాదంలో తమ డ్రైవర్ది ఎలాంటి తప్పులేదని, బైక్లపై వచ్చి ఉద్దేశపూర్వకంగా దుండగులు దాడికి పాల్పడ్డారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు. దుండగులపై బీఎన్ఎస్లోని 109, 132, 352, 351(2), %తీ/ష% 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. ఐదుగురు దుండగులను శనివారం అరెస్ట్ చేశారని తెలిపారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీజీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. డ్రైవర్ను పరామర్శించిన వారిలో జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, తార్నాక ఆస్పత్రి



సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి ఓఎస్డీ సైది రెడ్డి, సికింద్రాబాద్ ఆర్ఎం ఖుష్రోషా ఖాన్, తదితరులు ఉన్నారు.

# తిరుపతి లడ్డును అపవిత్రం చేయడం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఏటా కోట్ల మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమే. హిందువుల, ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలి. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నాను. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరం. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలి. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలి. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయి. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలి. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలి.



## ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోంది

ఎమ్మెల్యే గంగుల కమలాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పీఏసీ చైర్మన్ కోసం నామినేషన్ వేయలేదని.. ఆయనను ఎలా చైర్మన్గా నియమిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు. హరీష్ రావును ఎందుకు లిస్ట్లో లేకుండా చేశారని నిలదీశారు. హరీష్ రావు అంటే అధికార పార్టీకి భయమా అని అడిగారు. ఇవాళ( శనివారం) అసెంబ్లీ మీడియా పాయింట్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీల పేర్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు ఇచ్చామని గుర్తుచేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చాలా కీలకమని చెప్పారు. తాము అన్ని గమనిస్తామన్నారు. ఈ విషయంపై తెలంగాణ హై కోర్టును కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ స్పీకర్ను కలుద్దామని చూస్తే ఆయన వెళ్లిపోయారని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ నేతలకు కూడా నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రొటోకాల్ పాటించడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శలు చేశారు. కల్యాణ లక్ష్మి చెక్కులు కూడా కాంగ్రెస్ నేతలే పంచుతున్నారని.. గెలిచిన ఎమ్మెల్యేలు ఏం చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లడ్డును అపవిత్రం చేసిన వారిపై చర్యలు తప్పనిసరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతి స్వామివారి ప్రసాదంకు ఒక ఇండియాలోనే కాకుండా దేశవిదేశాల్లో ఆయొక ఆది దేవుడు ప్రసాదానికి ఉన్న ప్రత్యేకత అంతాఇంతా కాదని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గతప్రభుత్వం కాసులకు కక్కుర్తిపడి జంతువుల కళేబరాలను నుండి తీసిన కొవొత్తి నిండిన ఐయల్ వాడడం ఎంతవరకు కరెక్ట్ అని దశరథ్ పేర్కొన్నారు గత సంవత్సరం టీ డి టీ చైర్మన్గా ఉన్న వై వి సుభరెడ్డి గా ఉన్నా సమయంలోనే టెండర్లకు బిట్స్ వేసీ ఆపార్టీకి విదేయుల కు దాదాపు 1000.కోట్లకు బిట్స్ పిలిచిన ఆటెండ్ ర్ కు పెద్దమొత్తంలో బిట్స్ వేయించి ఆకాస్త టెండర్లను ఏకాంతం పెద్ద ఎత్తున పెంచి వేసీ దానిని ఏకంగా 1500.వందలకోట్లకు పెంచారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకు దశరథ్ గుర్తు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానము విజిలెన్స్ అధికారులు కొందరు వైవీ సుబ్బారెడ్డి మీద స్వామి భక్తి చూపారని దశరథ్ అన్నారు దేశవిదేశాల్లో ఉన్న వెంకటేశ్వరుని భక్తులకు వై యస్ జగన్ మోహనరెడ్డి వెంటనే ఈ సంఘటన పట్ల స్పందించక పోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది దశరథ్ పేర్కొన్నారు దీంట్లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ముడుపులు చెల్లించుకున అనుమాన ఉంది అంటూ దశరథ్ అన్నారు దేశవిదేశాల్లో మన తెలుగు వారి రాష్ట్రాల పై దేశవిదేశాల్లో భక్తి భావాన్ని దెబ్బ తింటుంది అని దశరథ్ పేర్కొన్నారు ఈ సంఘటనపై తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వెనువెంటనే విచారణకు ఆదేశించార నీ ఈసందర్భంగా ఆయన చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

విజయవాడ నగర పాలక సంస్థ
'E' Procurement Notice No.20/VMC/CDB/2024-25, Dt.21-09-2024
Engaging of contract workers, DCM Vehicles for conveyance and collection for removed red cloths for Dasara Festival -2024 (Total 7 works)-Est. Amount.94.30 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d- For COMMISSIONER

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
ఆదివారం
22 సెప్టెంబర్ 2024





# చిత్ర సీమ బాలరాజు

# 100వ పుట్టిన రోజుల వేడుక

## 31 నగరాల్లో జరిగిన తొమ్మిది తెలుగు క్లాసిక్‌ల పండుగ

**ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ అక్కినేని నాగేశ్వర రావు కుటుంబంతో చేతులు కలిపింది, ఎన్ఎఫ్‌డిసి నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా మరియు పివిఆర్ ఐనోక్స్ నుండి ఏఎన్నార్ 100 ట్రీన్‌వారః- అస్టీన్ వీర్ వైవైడ్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ రీస్టోర్డ్ సెప్టెంబర్ 20 - 22, ఇండియన్ సినిమా ఐకాన్ యొక్క 100వ జన్మ గుర్తించడానికి తెలుగు క్లాసిక్స్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలని అక్కినేని కుటుంబం ఘనంగా నిర్వహించింది. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని అక్కినేని విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఇరు రాష్ట్రాలలోని అక్కినేని అభిమానులు అన్నపూర్ణ స్టూడియోస్‌కి తరలివచ్చి అక్కినేనికి అంజలి ఘటించారు.**

ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ మరియు నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా సహకారంతో ప్రముఖ తెలుగు నటుడు నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 100 వ జయంతిని పురస్కరించుకుని "ఎఎన్నార్ 100 - కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్" - తొమ్మిది ఎఎన్నార్ క్లాసిక్‌ల ఉత్సవం, ఇది సెప్టెంబర్ 20 - 22, 2024 వరకు హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, చెన్నై వంటి ప్రధాన మెట్రోల నుండి 31 నగరాల్లో ప్రదర్శించబడుతుంది మరియు బెంగళూరు నుండి వడోదర, జలంధర్, రూర్కెలా, వరంగల్, కాకినాడ మరియు తుమకూరు వంటి చిన్న నగరాలకు. "దేవదాసు" (1953), "భార్య భర్తలు" (1961) సహా తొమ్మిది మైలురాయి చిత్రాలతో కూడిన క్యూరేటెడ్ ఫెస్టివల్‌లో దేశ వ్యాప్తంగా ఏఎన్నార్ అభిమానులు మరియు సమకాలీన ప్రేక్షకులు ఐకాన్ యొక్క విశేషమైన బహుముఖ ప్రజ్ఞ మరియు శక్తివంతమైన ప్రదర్శనలను తిరిగి పెద్ద తెరపై చూసే అవకాశం ఉంటుంది. ), "గుండమ్మ కథ" (1962), "డాక్టర్ చక్రవర్తి" (1964) మరియు "సుడిగుండాలు" (1968).

### ఇండియన్ సినిమా డోయెన్

నటుడు-నిర్మాత అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమా మద్రాసు నుండి హైదరాబాద్‌కు తీసుకురావటంలో పునాదిన అని చెప్పవచ్చు. 1975లో, ఏఎన్నార్ హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌ను స్థాపించారు, అది నేటికీ నగరం నడిబొడ్డున టెలివిజన్ మరియు చలనచిత్ర నిర్మాణానికి ఆకట్టుకునే కేంద్రంగా ఉంది. ఏఎన్నార్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు మరియు పద్మవిభూషణ్‌తో సహా అనేక సంవత్సరాలుగా అనేక అవార్డులు మరియు ప్రశంసలను గెలుచుకున్నారు. అతను తన కెరీర్‌ను 'ధర్మపత్ని' (1941) చిత్రంలో సహాయక పాత్రతో ప్రారంభించాడు, ఆ తర్వాత 'సీతా రామ జననం' (1944) చిత్రంలో అతను శ్రీరాముడి పాత్రలో తన మొదటి ప్రధాన పాత్రను పోషించాడు. అతని కెరీర్ ప్రారంభంలో అతను ఎక్కువగా ఫాంటసీ మరియు జానపద చిత్రాలను చేసాడు, కానీ 'దేవదాసు' (1953)లో ప్రశంసలు అందుకున్న నటన అతనిని ఈ అచ్చు నుండి బయటపడేసి స్టార్‌డమ్‌లోకి తీసుకువచ్చింది. ఏడు దశాబ్దాల అపురూపమైన కెరీర్‌లో, 'మిస్సమ్మ' (1955), 'బాటసారి' (1961), 'ప్రేమాభిషేకం' (1981) మరియు లెక్కలేనన్ని ఇతర హిట్‌లతో సహా 256 చిత్రాలలో నటించారు. బాక్సాఫీస్‌ని శాసిస్తూ తెలుగు సినిమాకి ఐకాన్‌గా నిలిచాడు. ఏఎన్నార్ జనవరి 22, 2014న మరణించారు, అతని వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అతని కుమారుడు సూపర్ స్టార్ నాగార్జునతో సహా రెండు తరాల నటులను విడిచిపెట్టారు.

### ప్రదర్శించిన చిత్రాలు




దేవదాసు (1953) దర్శకుడు వేదాంతం రాఘవయ్య
మిస్సమ్మ (1955) దర్శకుడు ఎల్‌వి ప్రసాద్
మాయాబజార్ (1957) దర్శకుడు కెవి రెడ్డి
భార్య భర్తలు (1961) కె. ప్రత్యగాత్మ దర్శకత్వం వహించారు
గుండమ్మ కథ (1962) దర్శకుడు కమలాకర కామేశ్వరరావు
డాక్టర్ చక్రవర్తి (1964) దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
సుడిగుండాలు (1968) దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
ప్రేమ్ నగర్ (1971) దర్శకుడు కెఎస్ ప్రకాశరావు
ప్రేమాభిషేకం (1981) దాసరి నారాయణరావు దర్శకత్వం వహించారు
మనం (2014)విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించారు.

### పండుగలా అక్కినేని శతజయంతి

అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ... "ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ మా నాన్నగారి 100వ జయంతిని దేశవ్యాప్తంగా ఆయన మైలురాయి చిత్రాల పండుగతో జరుపుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. సాధువు నుండి మద్యపానం నుండి రొమాంటిక్ హీరో వరకు దశాబ్దాలుగా ప్రజల హృదయాలలో మరియు మనస్సులలో నిలిచిపోయే విధంగా అనేక రకాల పాత్రలను పోషించడంలో అతని అద్భుతమైన సామర్థ్యం కోసం "నటసామ్రాట్" అని పిలవబడేది. "దేవదాసు"లో అతని నటన సంవత్సరాలుగా చలనచిత్రం యొక్క అన్ని వెర్షన్లలో అత్యుత్తమమైనదిగా గుర్తించబడింది మరియు అతని "ప్రేమాభిషేకం", "డాక్టర్ చక్రవర్తి" మరియు "సుడిగుండలు" వంటి చిత్రాలు నేటికీ

ఈ చిత్రాలను చూడాలనుకున్న విధంగా తిరిగి పెద్ద తెరపైకి తీసుకురావాలనే నిబద్ధతకు అనుగుణంగా ఈ పండుగ ఉంది. ఇది దేవదాసు, సుడిగుండాలు మరియు డాక్టర్ చక్రవర్తి వంటి తెలుగు క్లాసిక్‌లలో అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, బహుముఖ ప్రజ్ఞ మరియు లెజెండరీ నటుడి పరిధిని అనుభవించే అద్భుతమైన అవకాశాన్ని సమకాలీన ప్రేక్షకులకు అందిస్తుంది అన్నారు అమితాబ్

"భారతదేశం అంతటా చిన్న నగరాలు మరియు పెద్ద మెట్రోలలో మా అమితాబ్ బచ్చన్, దిలీప్ కుమార్ మరియు దేవ్ ఆనంద్ రెట్రోస్పెక్టివ్‌ల భారీ విజయాన్ని సాధించిన తర్వాత, ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ మేము తెలుగు క్లాసిక్‌ల యొక్క మరొక మొదటి తరహా ఫిల్మ్ ఫెస్టివల్‌ను భారీ స్థాయిలో ప్రదర్శిస్తున్నందుకు థ్రిల్‌గా ఉంది. తెలుగు సినిమా ప్రముఖుడు మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అక్కినేని




ఇష్టపడుతున్నాయి. మన రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తొలి పునాది వేస్తూ అన్నపూర్ణ స్టూడియోస్‌ను స్థాపించిన మార్గదర్శకుడు. అతని వారసత్వం గురించి మేము చాలా గర్విస్తున్నాము మరియు ఈ పండుగ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు కేవలం తెలుగు సినిమాకే కాకుండా భారతీయ సినిమాకు ఒక ఐకాన్‌ను గుర్తుంచుకుంటారు. ప్రజలు ఆయనను మరో వందేళ్లు గుర్తుంచుకునేలా ఈ వారసత్వాన్ని కాపాడుకోవాలని కోరుకుంటున్నాం. ఈ పండుగను సాధ్యం చేయడంలో మాతో భాగస్వామ్యం అయినందుకు అక్కినేని కుటుంబం మొత్తంకు పివిఆర్ ఐనోక్ కి ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు నాగార్జున. శత జయంతిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లోని నాన్న గారి సీనియర్ అభిమానులు రక్తదానం, అన్నదానం లాంటి మంచి కార్యక్రమలు చేశారు. వారందరికీ థాంక్ యు వెరీ మచ్. మీ ప్రేమ అభిమానం మర్చిపోలేనేది. ప్రతి రెండేళ్ళకు ఏఎన్ఆర్ అవార్డ్ ఇస్తున్నాం. ఈ ఏడాది ఏఎన్ఆర్ అవార్డ్ చిరంజీవి గారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ విషయం చెప్పగానే చిరంజీవి గారు చాలా ఎమోషనల్ హగ్ చేసుకొని ఏఎన్ఆర్ గారి శత జయంతి ఏడాదిలో ఇవ్వడం చాలా ఆనందంగా వుందని చెప్పారు. దీనికి కంటే పెద్ద అవార్డ్ లేదని అన్నారు. అమితాబ్ బచ్చన్ గారు ఆవార్డ్ ప్రధానం చేస్తారు. అక్టోబర్ 28 ఈ ఫంక్షన్ చేస్తున్నాం. అందరికీ ధన్యవాదాలు' తెలిపారు.

"ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్అ క్కినేని నాగేశ్వరరావు తెలుగు చిత్ర పరిశ్రమకు మార్గదర్శకుడు మరియు భారతీయ సినిమా యొక్క ఐకాన్ ఆయన 100వ జయంతి సందర్భంగా ఆయన న చిత్రాలను భారతదేశమంతటా విడుదల చేయడం ద్వారా ఆయన వారసత్వాన్ని అందుకోవటమేనని అన్నారు అమితాబ్ బచ్చన్ . నేను అతనిని అనేక సందర్భాలలో కలుసుకునే అదృష్ట కలిగి ఉన్నాను మరియు అతని వినయం మరియు సరళతతో నేను ఎప్పుడూ ఆశ్చర్యపోయాను. తన స్థాయికి తగ్గట్టుగా తెలుగు సినిమాకి ఈ స్థాయిలో రెట్రోస్పెక్టివ్ చేయడం ఇదే తొలిసారి. ఫిలిం హెరిటేజ్ ఫౌండేషన్ భారతీయ సినిమా వారసత్వాన్ని

నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఈ స్థాయి నివాళులందించడం నిజంగా ఆనందకర సందర్భం అని శివేంద్ర సింగ్ దుంగార్పూర్, ఫిల్మ్ మేకర్ మరియు డైరెక్టర్, ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ వివరించారు. అతను 250 చిత్రాలలో నటించాడు మరియు 1953 నుండి 2014లో అతని చివరి చిత్రం "మనం" వరకు ఈ పునరాలోచనలో చిత్రాల ఎంపికలో అతని కొన్ని అతిపెద్ద హిట్‌లు ఉన్నాయి, ఇవి నటుడిగా అతని అద్భుతమైన రేంజ్‌ని చూసే అవకాశాన్ని ప్రజలకు అందిస్తాయి మరియు ఈ చిత్రాలు ఎందుకు వారు రూపొందించిన దశాబ్దాల తర్వాత ప్రజలతో ప్రతిధ్వనిని కొనసాగించడం మరియు మన సినిమా వారసత్వాన్ని కాపాడుకోవడం ఎందుకు చాలా ముఖ్యం. ఇది దేశంలోని ప్రతి ప్రాంతం నుండి భారతదేశం గొప్ప చలనచిత్ర వారసత్వం యొక్క వైవిధ్యాన్ని ప్రదర్శించాలనే మా నిబద్ధతకు అనుగుణంగా ఉంది మరియు ఈ పునరాలోచనల సమయంలో సమకాలీన ప్రేక్షకులు క్లాసిక్ సినిమా పట్ల ఉన్న ఉత్సాహాన్ని అనేక ప్రదర్శనలు హౌస్‌ఫుల్‌గా నిర్వహించడాన్ని మేము చూశాము. అక్కినేని నాగేశ్వరరావు ప్రియతమ నటుడు మాత్రమే కాదు, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు కేంద్రంగా ఎదిగిన హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌ను స్థాపించిన మార్గదర్శకుడు. అక్కినేని నాగేశ్వరరావు గారి 100 వ జయంతి సందర్భంగా ఒక అసాధారణ వారసత్వాన్ని స్మరించుకోవడానికి ఆయన కుటుంబం మాతో చేతులు కలిపినందుకు మేము చాలా సంతోషిస్తున్నాము అని అన్నారు.

### మా కుటుంబాలు రెండు వేరువేరు కాదు

దర్శకుడు కె రాఘవేందర్ రావు మాట్లాడుతూ.. అక్కినేని, కోవెలమూడి కుటుంబాలు రెండు వేరువేరు కాదు. నాగేశ్వరరావు గారు, మా నాన్న గారు, నేను, నాగార్జున కలిసే ప్రయాణం చేశాం. నాగేశ్వరరావు గారు హైదరాబాద్ కి అన్నపూర్ణ స్టుడియోని తలమానికంగా ఇచ్చి వెళ్లారు. ఎంతోమందికి ఉపాధి కల్పించారు. దేవదాస్, కాళిదాస్, విప్రనారాయణ ఇలా ఎన్నో క్లాసిక్ సినిమాలు ఇచ్చారు. అలాంటి నటన, సినిమాలు మళ్ళీ చూడగలమా అన్నంత గొప్పగా చేసిన ఘటన నాగేశ్వరరావు గారిది. నాగేశ్వరరావు గారు ఎప్పుడూ మనతోనే వుంటారు. తండ్రి కొడుకులతో సినిమాలు చేసిన అదృష్టం నాకు దొరికింది. నాగేశ్వరరావు గారు ఎక్కడున్నా మనతోనే వుంటారు' అన్నారు.

### భారతీయ సినిమా గొప్ప సాంస్కృతిక వారసత్వం



ఏఎన్నార్ జన్మ శతాబ్ది ఉత్సవాలను స్మరించుకోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు . అక్కినేని నాగేశ్వరరావు గారికి సంబంధించిన ఏడు కాలాతీత క్లాసిక్‌లను అందించడం ద్వారా, ఆర్కైవ్ సేకరణలో ఉన్న ప్రింట్‌లు మరియు ప్రతికూలతల నుండి 4 కె లో పునరుద్ధరించడం నిజంగా అదర్స్ . ఇది ఒక దిగ్గజ నటుడికి నివాళులర్పించడం మాత్రమే కాదు, భారతీయ సినిమా గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి మరియు ప్రచారం చేయడానికి మా నిబద్ధతకు నిదర్శనం. ఈ కళాఖండాలను మళ్లీ పెద్ద తెరపైకి తీసుకురావడం ద్వారా, ప్రేక్షకులు మన చలనచిత్ర చరిత్ర యొక్క స్వర్ణయుగంతో మళ్లీ కనెక్ట్ అయ్యేలా, గర్వం మరియు వ్యామోహం యొక్క లోతైన భావాన్ని రేకెత్తించాలని మేము ఆశిస్తున్నాము. ఈ చిత్రాలను దేశంతో పంచుకోవడానికి వేదికను అందించిన పివిఆర్ ఐనోక్స్ కి, వారి క్యూరేషన్ మరియు ప్లానింగ్ కోసం అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎఫ్‌మెచ్ఎఫ్ కి మరియు నేషనల్ ఫిల్మ్ హెరిటేజ్ మిషన్ కింద ఈ ప్రయత్నానికి నిధులు సమకూర్చినందుకు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు మా హృదయపూర్వక ధన్యవాదాలని నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా ప్రకటించింది.



సూర్య
విజయవాడ
ఆదివారం
22 సెప్టెంబర్ 2024





# చరిత్ర సృష్టించిన పంత్.. ధోనీ రికార్డు సమం

632 రోజుల తర్వాత టెస్టు ఫార్మాట్‌లో రీఎంట్రీ ఇచ్చిన టీమిండియా యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ శతకంతో చెలరేగాడు. చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో వన్డే తరహా బ్యాటింగ్‌తో సెంచరీ సాధించాడు. 124 బంతుల్లో 11 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో మూడంకెల స్కోరు అందుకున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో పంత్‌కు ఇది ఆరో సెంచరీ. ఈ క్రమంలో పంత్ అరుదైన ఘనత సాధించాడు. భారత్ తరఫున టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్‌గా మహేంద్ర సింగ్ ధోనీతో పంత్ సమంగా నిలిచాడు. 58 ఇన్నింగ్స్‌ల్లో పంత్ ఆరు శతకాలు బాదగా, ఎంఎస్ ధోనీ 144 ఇన్నింగ్స్‌ల్లో ఆరు సెంచరీలు అందుకున్నాడు. ఇక మూడో స్థానంలో వృద్ధిమాన్ సాహా ఉన్నాడు. సాహా 54 ఇన్నింగ్స్‌ల్లో మూడు శతకాలు సాధించాడు. అయితే శతకం సాధించిన కాసేపటికే పంత్ (109బీ 128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) పెవిలియన్‌కు చేరాడు. మెహది హసన్ మిరాజ్ బౌలింగ్‌లో షాట్‌కు యత్నించి రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ పంత్ కీలక పరుగులు సాధించాడు. 34 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో నిలిచిన జట్టును ఆదుకున్నాడు. 52 బంతుల్లో 39 పరుగులతో ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. కాగా, రెండో ఇన్నింగ్స్‌ను టీమిండియా 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లోని 227 పరుగుల ఆధిక్యాన్ని కలుపుకుని బంగ్లాదేశ్‌కు భారత్ 515 పరుగల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. పంత్‌తో పాటు శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్‌బీ 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లు) కూడా శతకంతో కదం తొక్కాడు. కేఎల్ రాహుల్ (22 నాటౌట్‌బీ 19 బంతుల్లో, 4 ఫోర్లు) అజేయంగా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ రెండు వికెట్లు, తస్కిన్, నహిద్ తలో వికెట్ తీశారు.






# మూడో రోజు ముగిసింది

## విజయం దిశగా భారత్

చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ విజయం దిశగా సాగుతోంది. మరో ఆరు వికెట్లు సాధిస్తే గెలుపు లాంఛనమవుతుంది. రవిచంద్ర్ అశ్విన్ (3/63) ధాటికి.. మూడో రోజు ఆట ముగిసేసరికి బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లకు 158 పరుగులు చేసింది. విజయానికి బంగ్లాదేశ్ 357 పరుగుల దూరంలో ఉంది. వెలుతురులేమి కారణంగా శనివారం ఆట కాసేపు ముందుగా ముగిసింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ నిలకడగా ఇన్నింగ్స్ ఆరంభించింది. బంగ్లా ఓపెనర్లు జకీర్ హసన్ (33బీ 47 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్), షాద్మాన్ ఇస్లామ్ (35బీ 68 బంతుల్లో, 3 ఫోర్లు) తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. రెండో సెషన్ ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చిన వీరద్దరు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఆఖరి సెషన్ మొదలైన కాసేపటికే బంగ్లాదేశ్‌ను బుమ్రా దెబ్బకొట్టాడు. జకీర్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత వికెట్ల వేటను అశ్విన్ ప్రారంభించాడు. కుదురుకున్న బ్యాటర్లను తెలివిగా క్రమం తప్పకుండా ఔట్ చేశాడు. అయితే వికెట్లు పడుతున్నా బంగ్లా బ్యాటర్లు కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (51 బ్యాటింగ్‌బీ 60 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకం చేశాడు. అయితే భారత బౌలర్లను కాచుకుని రెండు రోజులు బంగ్లా బ్యాటర్లు ఏ మేరకు నిలుస్తారనేదే ఆసక్తికరం. చివరి రెండు రోజుల ఆటలో వరుణుడు ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్‌బీ 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లు), రిషభ్ పంత్ (109బీ 128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకాలతో కదం తొక్కారు. పంత్ 124 బంతుల్లో, గిల్ 161 బంతుల్లో మూడంకెల స్కోరు అందుకున్నారు. కేఎల్ రాహుల్ (22 నాటౌట్‌బీ 19 బంతుల్లో, 4 ఫోర్లు) అజేయంగా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ రెండు వికెట్లు, తస్కిన్, నహిద్ తలో వికెట్ తీశారు. కాగా, మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు భారీ స్కోరు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (113), రవీంద్ర జడేజా (86) సత్తాచాటారు. హసన్ మహ్మద్ (5/83) అయిదు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్ 149 పరుగులకే కుప్పకూలింది. షకిబ్ అల్ హసన్ (32) టాప్ స్కోరర్. జస్‌ప్రీత్ బుమ్రా (4/50) నాలుగు వికెట్లు తీశాడు.

**శుభ్‌మన్ గిల్ సెంచరీ.. భారత్ సెకండ్ ఇన్నింగ్స్ డిక్లేర్**

బంగ్లాదేశ్‌కు భారత్ 515 పరుగులు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్‌బీ 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లు), రిషభ్ పంత్ (109బీ 128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకాలతో కదం తొక్కడంతో.. రెండో ఇన్నింగ్స్‌ను టీమిండియా 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 81/3తో శనివారం ఆటను ఆరంభించిన పంత్, గిల్ సాధికారికంగా ఆడారు. చక్కని బంతుల్ని గౌరవిస్తూ బౌండరీ, సిక్సర్లతో స్కోరుబోర్డు ముందుకు నడిపించారు. 79 బంతుల్లో గిల్, 88 బంతుల్లో పంత్ హాఫ్ సెంచరీ సాధించారు. 50 మార్క్‌ను దాటిన తర్వాత గేర్ మార్చి మరింత దూకుడుగా ఆడారు. పంత్ 124 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో పంత్‌కు ఇది ఆరో సెంచరీ. అయితే సెంచరీ సాధించిన అనంతరం పంత్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. మరోవైపు గిల్ నిలకడగా ఆడుతూ శతకం అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగాడు. 161 బంతుల్లో మూడంకెల స్కోరు అందుకున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో గిల్‌కు ఇది అయిదో శతకం. ఓవరాల్‌గా గిల్‌కు ఇది 12వ ఇంటర్నేషనల్ సెంచరీ. పంత్‌తో కలిసి గిల్ నాలుగో వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కేఎల్ రాహుల్ (22 నాటౌట్‌బీ 19 బంతుల్లో, 4 ఫోర్లు) అజేయంగా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ రెండు వికెట్లు, తస్కిన్, నహిద్ తలో వికెట్ తీశారు. కాగా, మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు భారీ స్కోరు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (113), రవీంద్ర జడేజా (86) సత్తాచాటారు. హసన్ మహ్మద్ (5/83) అయిదు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్.. జస్‌ప్రీత్ బుమ్రా (4/50), ఆకాశ్‌దీప్ (2/19), రవీంద్ర జడేజా (2/19), మహమ్మద్ సిరాజ్ (2/30)ల ధాటికి 149 పరుగులకే కుప్పకూలింది. షకిబ్ అల్ హసన్ (32) టాప్ స్కోరర్. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 227 పరుగుల ఆధిక్యం దక్కింది.

# కోహ్లీ అరుదైన ఘనత



చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. బంగ్లాపై 308 పరుగుల భారీ ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో శుభ్‌మన్ గిల్ (33 బ్యాటింగ్‌బీ 64 బంతుల్లో, 4 ఫోర్లు), రిషభ్ పంత్ (12 బ్యాటింగ్‌బీ 13 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు భారీ స్కోరు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (113), రవీంద్ర జడేజా (86) సత్తాచాటారు. హసన్ మహ్మద్ (5/83) అయిదు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్.. జస్‌ప్రీత్ బుమ్రా (4/50), ఆకాశ్‌దీప్ (2/19), రవీంద్ర జడేజా (2/19), మహమ్మద్ సిరాజ్ (2/30)ల ధాటికి 149 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 227 పరుగుల ఆధిక్యం దక్కింది. అయితే ఈ టెస్టులో కోహ్లీ విఫలమైనా అరుదైన ఘనత సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు పరుగులకే ఔటైన కోహ్లీ.. రెండో ఇన్నింగ్స్‌లో అంపైర్ తప్పిదంతో 17 పరుగులకు వెనుదిరిగాడు. ఈ క్రమంలో తన కెరీర్‌లో మరో మైలురాయిని అందుకున్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి స్వదేశంలో 12వేల పరుగులు సాధించాడు. సొంతగడ్డపై ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్‌గా సచిన్ టెండూల్కర్ సరసన కోహ్లీ నిలిచాడు. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో సొంతగడ్డపై 12వేల పరుగుల మైలురాయిని అందుకున్న అయిదో బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ చరిత్రకెక్కాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ టాప్‌లో నిలిచాడు. సచిన్ 14,192 పరుగులు సాధించాడు. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా రికీ పాంటింగ్ (13,117 పరుగులు), జాక్వెస్ కలిస్ (12,305 పరుగులు), కుమార సంగక్కర (12,043 పరుగులు), విరాట్ కోహ్లీ (12,006 పరుగులు) ఉన్నారు. కాగా, రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ ఔటైన తీరు చర్చనీయాంశంగా మారింది. స్పిన్నర్ మోహిదీ హసన్ బౌలింగ్‌లో కోహ్లీ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అయితే ప్యాడ్‌ను బంతి తాకడానికి ముందు కోహ్లీ బ్యాటు అంచున తాకింది. సమీక్షకు వెళ్లి ఉంటే కోహ్లీ నాటౌట్‌గా మిగిలేవాడు. కానీ కోహ్లీ రివ్యూని కోరలేదు. ఎంతో అనుభవం ఉన్న కోహ్లీ సమీక్షకు వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# అంధులకు చూపునిచ్చే బ్లైండ్‌సైట్

- 'న్యూరా లింక్' అభివృద్ధి చేసిన పరికరానికి అమెరికా ఎఫ్‌డీఏ ఆమోదం



న్యూయార్క్, సెప్టెంబరు 19: పుట్టుకతో అంధులైనవారికి, ప్రమాదాల్లో చూపు కోల్పోయినవారికి, నేత్రనాడి లేనివారికి.. టెస్లా సీఈవో ఈలన్ మస్క్ శుభవార్త చెప్పారు. అలాంటి వారందరికీ చూపునివ్వడమే లక్ష్యంగా.. మస్క్‌కు చెందిన 'న్యూరాలింక్' సంస్థ అభివృద్ధి చేసిన 'బ్లైండ్‌సైట్' పరికరానికి అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) అనుమతి లభించింది. అయితే ఈ పరికరం ద్వారా చూడాలంటే.. అంధుల మెదడులో 'విజువల్ కార్టెక్స్' మాత్రం దెబ్బతినకుండా ఉండాలి. అదొక్కటి బాగా ఉంటే అంధులు ఎంచక్కా ఈ పరికరం సాయంతో ప్రపంచాన్ని చూడొచ్చని ఈలన్ మస్క్ ట్వీట్ చేశారు. ఈ పరికరానికి ఎఫ్‌డీఏ.. 'బ్రేక్‌త్రూ డివైస్' హోదా కూడా వచ్చినట్టు న్యూరాలింక్ ఒక ప్రకటనలో తెలిపింది.



## బౌలర్లకు విశ్రాంతి ఇవ్వాలనే ఉద్దేశంతో

# భారత్ ఫాలోఆన్ ఇవ్వలేదు

చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. బంగ్లాపై 308 పరుగుల భారీ ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో శుభ్‌మన్ గిల్ (33 బ్యాటింగ్‌బీ 64 బంతుల్లో, 4 ఫోర్లు), రిషభ్ పంత్ (12 బ్యాటింగ్‌బీ 13 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు భారీ స్కోరు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (113), రవీంద్ర జడేజా (86) సత్తాచాటారు. హసన్ మహ్మద్ (5/83) అయిదు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్ జస్‌ప్రీత్ బుమ్రా (4/50), ఆకాశ్‌దీప్ (2/19), రవీంద్ర జడేజా (2/19), మహమ్మద్ సిరాజ్ (2/30)ల ధాటికి.. 149 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 227 పరుగుల ఆధిక్యం దక్కింది. అయితే భారీ ఆధిక్యం దక్కినా టీమిండియా ఫాలోఆన్ ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్న క్రికెట్ అభిమానులను వెంటాడుతోంది. కొన్ని కారణాలతో రోహిత్ సేన ఫాలోఆన్ ఇవ్వకుండా రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించినట్లు తెలుస్తోంది. ఇటీవల పాకిస్థాన్‌కు బంగ్లాదేశ ఇచ్చిన షాక్‌ను దృష్టిలో పెట్టుకోవడం, అలాగే మన బౌలర్లకు విశ్రాంతి ఇవ్వాలనే ఉద్దేశంతో భారత్ ఫాలోఆన్ ఇవ్వలేదని తెలుస్తోంది. పాకిస్థాన్‌ను వాళ్ల సొంతగడ్డపై ఓడించి బంగ్లాదేశ్ చారిత్రక విజయాన్ని అందుకున్న విజయం తెలిసిందే. అయితే ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో బంగ్లాను పాక్ తక్కువగా అంచనా వేసి కంగుతింది. పాకిస్థాన్ 448/7 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ ఏకంగా 565 పరుగుల భారీ స్కోరు చేసింది. అదే జోరులో తొలి టెస్టును కైవసం చేసుకుంది. చెపాక్‌లోనూ బంగ్లాదేశ్ ఇదే తరహా పోరాట ప్రదర్శన చేస్తే మ్యాచ్‌ను కోల్పోవాల్సి వస్తుందని టీమిండియా భావిస్తుంది. ఈ నేపథ్యంలో బంగ్లాకు కొండంత లక్ష్యాన్ని నిర్దేశించాలని యోచిస్తోంది. మరో కారణం బౌలర్లుకు విశ్రాంతి ఇవ్వాలని. ప్రస్తుత టెస్టులో మన బౌలర్లు 47.1 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇది అంతగా అలసటకు గురిచేసేది కాదు. కానీ భారత్ వరుసగా సిరీస్‌లు ఆడనుంది. ఇందులో మరో తొమ్మిది టెస్టులు కూడా ఉన్నాయి. దీంతో బౌలర్లకు పని భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ఫాలోఆన్ ఇవ్వలేదు. కాగా, ఫాలోఆన్ ఇచ్చిన తర్వాత ఓ జట్టు టెస్టు గెలిచిన సందర్భాలు నాలుగు మాత్రమే. ఆస్ట్రేలియాపై 1984, 1981లో ఇంగ్లండ్, 2001లో భారత్, 2023లో ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్ విజయం సాధిచాయి.

# రషీద్ ఖాన్ ఆల్‌టైమ్ రికార్డు

## క్రికెట్ చరిత్రలో తొలిసారి



సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ అయిన అఫ్గానిస్థాన్ మరో అద్భుత విజయం సాధించింది. వరల్డ్ నంబర్ 3 ర్యాంకర్ దక్షిణాఫ్రికాను 177 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించింది. మరో మ్యాచ్ మిగిలుండగానే వన్డే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. షార్జా వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆల్‌రౌండ్ షోతో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. సౌతాఫ్రికాపై తొలిసారి ద్వైపాక్షిక సిరీస్‌ను గెలిచింది. అంతేగాక పరుగుల పరంగా వన్డేల్లో అఫ్గాన్‌కు ఇదే భారీ విజయం. మరోవైపు సఫారీ సేనకు అయిదో అతి పెద్ద ఓటమి. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్లకు 311 పరుగులు చేసింది. గుర్బాజ్ (105బీ 110 బంతుల్లో, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) శతకంతో చెలరేగాడు. అజ్మతుల్లా (86బీ 50 బంతుల్లో, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. రహ్మత్ (50బీ 66 బంతుల్లో, 2 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. ఎంగిడి, బర్గర్, పీటర్, మార్క్‌రమ్ తలో వికెట్ తీశారు. అనంతరం 312 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 34.2 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ బవుమా (38బీ 47 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. టోని డిజోర్జి (31బీ 44 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), మార్క్‌రమ్ (21బీ 30 బంతుల్లో, 1 ఫోర్), రీజా హెండ్రిక్స్ (17బీ 34 బంతుల్లో, 1 ఫోర్) మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నారు. బర్త్‌డే బాయ్ రషీద్ ఖాన్ (5/19) అయిదు వికెట్లు, ఖరోటె (4/26) నాలుగు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించారు. అయితే ఈ క్రమంలో రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. వన్డే చరిత్రలో తమ పుట్టినరోజున అయిదు వికెట్లు పడగొట్టిన తొలి ప్లేయర్‌గా, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. బర్త్‌డే రోజు అత్యుత్తమ ప్రదర్శన చేసిన బౌలర్ల జాబితాలో రషీద్ ఖాన్ తర్వాతి స్థానాల్లో దక్షిణాఫ్రికా ప్లేయర్ వెర్నాన్ ఫిలాండర్, ఇంగ్లండ్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ ఉన్నారు. 2007లో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిలాండర్ నాలుగు (4/12) వికెట్లు తీశాడు. 2010లో ఆస్ట్రేలియాపై బ్రాడ్ (4/44) నాలుగు వికెట్లు పడగొట్టాడు.

# రహ్మానుల్లా గుర్బాజ్ అరుదైన ఘనత

- బాబర్‌ను దాటి కోహ్లీ రికార్డు సమం



సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ అయిన అఫ్గానిస్థాన్ మరో అద్భుత విజయం సాధించింది. వరల్డ్ నంబర్ 3 ర్యాంకర్ దక్షిణాఫ్రికాను 177 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించింది. మరో మ్యాచ్ మిగిలుండగానే వన్డే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. షార్జా వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆల్‌రౌండ్ షోతో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. సౌతాఫ్రికాపై తొలిసారి ద్వైపాక్షిక సిరీస్‌ను గెలిచింది. అంతేగాక పరుగుల పరంగా వన్డేల్లో అఫ్గాన్‌కు ఇదే భారీ విజయం. మరోవైపు సఫారీ సేనకు అయిదో అతి పెద్ద ఓటమి. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్లకు 311 పరుగులు చేసింది. గుర్బాజ్ (105బీ 110 బంతుల్లో, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) శతకంతో చెలరేగాడు. అజ్మతుల్లా (86బీ 50 బంతుల్లో, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. రహ్మత్ (50బీ 66 బంతుల్లో, 2 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. ఎంగిడి, బర్గర్, పీటర్, మార్క్‌రమ్ తలో వికెట్ తీశారు. అనంతరం 312 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 34.2 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ బవుమా (38బీ 47 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. టోని డిజోర్జి (31బీ 44 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), మార్క్‌రమ్ (21బీ 30 బంతుల్లో, 1 ఫోర్), రీజా హెండ్రిక్స్ (17బీ 34 బంతుల్లో, 1 ఫోర్) మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నారు. బర్త్‌డే బాయ్ రషీద్ ఖాన్ (5/19) అయిదు వికెట్లు, ఖరోటె (4/26) నాలుగు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించారు. అయితే శతకం బాది విజయంలో కీలక పాత్ర పోషించిన అఫ్గానిస్థాన్ ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ అరుదైన ఘనతలు సాధించాడు. వన్డేల్లో అఫ్గాన్ తరఫున అత్యధిక సెంచరీలు సాధించిన ప్లేయర్‌గా గుర్బాజ్ నిలిచాడు. 22 ఏళ్లకే గుర్బాజ్ ఈ రికార్డు అందుకోవడం విశేషం. 42 వన్డేల్లో అతను ఏడు సెంచరీలు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు మహ్మద్ షాజాద్ (6) పేరిట ఉండేది. అంతేగాక రహ్మానుల్లా గుర్బాజ్ మరో అరుదైన రికార్డు నెలకొల్పాడు. 23 ఏళ్ల లోపు అత్యధిక వన్డేలు సెంచరీలు చేసిన మూడో ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ సరసన నిలిచాడు. బాబర్ అజామ్‌ను అధిగమించి మూడో స్థానానికి ఎగబాకాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (8), క్వింటన్ డికాక్ (8), గుర్బాజ్ (7), విరాట్ కోహ్లీ (7), బాబర్ అజామ్ (6), ఉపుల్ తరంగ (6) టాప్‌లో ఉన్నారు.

# రిక్కీ భుయ్ మెరుపులు

- సెంచరీకి చేరువలో తెలుగు తేజం
- అర్ధ సెంచరీ చేసిన శ్రేయస్ అయ్యర్
- అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్న పరాగ్, రావత్
- ఇండియ ఏ జట్టు 270/6





అనంతపురం విద్య మేజర్ న్యూస్: దులీప్ ట్రోఫీలో తెలుగు తేజం రిక్కీ భుయ్ దూకుడు కొనసాగిస్తున్నాడు. అనంతపురం నగర శివారులోని అనంత క్రీడా గ్రామంలో శనివారం ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో.. ఇండియాడీ జట్టు ఆటగాడు రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మరో పది పరుగులు చేస్తే టోర్నీలో రెండో సెంచరీకు చేరువకానున్నాడు. ఇండియా డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అర్ధ సెంచరీ చేశాడు. ఇండియా బీ జట్టులో ఆల్‌రౌండ్ వాషింగ్‌టన్ సుందర్ అర్ధ సెంచరీ చేశాడు. ఇండియా సీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఏ జట్టు క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్‌రావత్ అర్ధ సెంచరీ లతో రాణించారు. ఆదివారం చివరి రోజు ఆట జరగనుంది.

**రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్.. ఇండియా డీ 244/5:**

ఇండియా డీ జట్టు క్రీడాకారుడు రిక్కీభుయ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఆంధ్ర కుర్రాడు చూడచక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించాడు. కేవలం 87 బంతుల్లో 10 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సహాయంతో 90 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నాడు. రిక్కీ భుయికి తోడుగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 50 (7 ఫోర్లు, ఒక సిక్సర్), సంజు సామ్సన్ 45 (5 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. దేవదత్ పడిక్కల్ 3, శ్రీకర్ భరత్ 2 పరుగులతో నిరాశపరిచ్చారు. దీంతో ఆటముగిసే సమయానికి ఇండియాడీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. ఇండియా బీ బౌలర్లు ముకేష్ కుమార్ 3, నవదీప్‌శైనీ 2 వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు ఉదయం ఓవర్‌నైట్ స్కోర్ 210/6తో ప్రారంభించిన ఇండియా బీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 282 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టులో వాషింగ్‌టన్ సుందర్ 82 (7 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశాడు. ఇండియాడీ జట్టు బౌలర్లలో సౌరభ్‌కుమార్ 5, అర్ష్‌దీప్ సింగ్ 3, ఆదిత్యథాక్‌రే 2 వికెట్లు తీసుకున్నాడు. ప్రస్తుతం ఇండియా డీ జట్టు 311 పరుగుల ఆధిక్యతతో ఉంది.

ఇండియా ఏ క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్ రావత్ అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నారు. రియాన్ పరాగ్ 101 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 73, శాశ్వత్ రావత్ 67 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 53 పరుగులు చేశారు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 34, కుమార్ కుషగ్ర 40 పరుగులు చేశారు. ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది. ఇండియా సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్, గౌరవ్‌కుమార్, మనవ్ సుతార్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఓర్‌నైట్ స్కోర్ 216/7తో ప్రారంభించిన 71 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయ్యింది.




# వెంకటేష్, అనిల్ రావిపూడి సెట్స్‌లో బాలయ్య

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌ల సెన్సేషనల్ కాంబినేషన్‌లో క్రేజీ ఎంటర్‌టైనర్ వెంకీఅనిల్03 పొల్లాచ్చిలో లెన్తీ, క్రూసియల్ షెడ్యూల్‌ను పూర్తయిన తర్వాత, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆర్‌ఎఫ్‌సిలో న్యూ షూటింగ్ షెడ్యూల్‌తో జరుగుతోంది. వెంకటేష్‌తో పాటు ప్రముఖులు నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. తాజాగా ఈ సెట్స్ లోకి ప్రత్యేక అతిథి వచ్చారు. ఆర్‌ఎఫ్‌సిలో లేటెస్ట్ షెడ్యూల్‌లో నటసింహం నందమూరి బాలకృష్ణ చవెంకీఅనిల్3 సెట్స్ లో సందడి చేశారు. ఈ ఆన్-లొకేషన్ స్టిల్స్‌లో బాలకృష్ణ, వెంకటేష్, అనిల్ రావిపూడి మధ్య సోదరభావం చూడటం డిలైట్ ఫుల్‌గా వుంది. బాలయ్య రాకతో టీం చాలా థ్రిల్ అయ్యింది. బాలకృష్ణ, వెంకటేష్ మంచి స్నేహితులు. అనిల్ రావిపూడి నందమూరిబాలయ్య ఆల్-టైమ్ హిట్ భగవంత్ కేసరిని రూపొందించారు, ఈ మూవీ సైమాలో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనుంది. ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాని దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# వరద బాధితులకు నందమూరి మోహన్‌కృష్ణ విరాళం



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలే భారీ వర్షాల వల్ల వరదలు రావడం జరిగింది. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు పొంగడంతో భారీ నష్టం వాటిలల్లింది. అయితే ఈ వరద బాధితులకు ఇప్పటికే ఎందరో సినీ ప్రముఖులు అండగా నిలిచారు. నందమూరి మోహన్ కృష్ణ గారు ఫిలిమ్ ఇన్స్టిట్యూట్లో చదివే రోజుల్లో గోల్డ్ మెడలిస్ట్. అంతేకాక నందమూరి తారక రామారావు గారు నటించిన బ్రహ్మంగారి చరిత్ర, అనురాగ దేవత, చండశాసనుడు, నందమూరి బాలకృష్ణ గారు నటించిన పలు సినిమాలకు, విక్టరీ వెంకటేష్ గారు నటించిన శ్రీనివాస కళ్యాణం, అదే విధంగా తమిళ్ లో శివాని గణేషన్ గారు, ప్రభు గారు నటించిన చరిత్ర నాయగన్, హిందీ లో ఫరూక్ షేక్ గారు నటించిన గర్వాలి బాహర్వాలి సినిమాలకు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ గా, పలు సినిమాలకు నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా వ్యవహరించారు. నందమూరి మోహన కృష్ణ మరియు ఆయన కుమార్తె నందమూరి మోహన రూప తమ వంతు సహాయంగా వరద బాధితుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 25 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని తామే స్వయంగా కలిసి తమ చేతులతో 25 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.

# మంచి కథను చెప్పాలని చేశాను

## -డైరెక్టర్ ఆనంద్ గుర్రం

హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్‌లో మొదటి చిత్రం 'పైలం పిలగా' ను రామకృష్ణ బొద్దుల, ఎస్.కే. శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మించారు. డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు. కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ, శైలేష్ దరేకర్, స్టైలిస్ట్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నాల పనిచేసిన ఈ చిత్రానికి రవి వాషింగ్టన్, కృష్ణ మసునూరి, విజయ్ గోపు సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమా సెప్టెంబర్ 20న థియేటర్స్‌లో విడుదల అయ్యింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆనంద్ గుర్రం తో స్పెషల్ ఇంటర్వ్యూ.... యాడ్ ఇండస్ట్రీ లో కాపీ రైటర్‌గా ఉన్న నేను దాదాపు 100 యాడ్స్ చేశాను, తమ్స్ ఉప్, స్ప్రైట్, ఫెవికల్, నెస్ లే, అమ్ ల్, వంటి యాడ్స్ కు కాపీ మరియు స్క్రిప్ట్ అందించాను. బాలయ్య తో సాయి ప్రియ కన్‌స్ట్రక్షన్, వెంకటేష్ మెడ్ ప్లస్ యాడ్స్ చేశాను. రేడియో మిర్చిలో రైటర్ గా కొంతకాలం వర్క్ చేశాను, తరువాత కొన్ని షార్ట్ ఫిలింస్ చేశాను, అబ్దుల్ అనే షార్ట్ ఫిలిం కు అవార్డ్స్ వచ్చాయి.



చౌరస్తా బ్యాండ్ కోసం కంచె లేని దేశం, ఊరెలిపోత మామ పాటలు రాశాను. సినిమా పట్ల ఆసక్తితో నాతో యాడ్స్ చేస్తున్న హ్యాపీ హార్స్ బ్యానర్ లో ఒక మాంచి సినిమా చెయ్యాలని ఉద్దేశంతో పైలం పిలగా సినిమాకు దర్శకత్వం వహించడం జరిగింది. కమర్షియల్ కథ చెయ్యాలని కొంతమంది నిర్మాతలు నాతో చెప్పినప్పటికీ నేను ఒక హనెస్ట్ కథను చెప్పాలని ఈ సినిమాకు దర్శకత్వం వహించడం జరిగింది.

# అంతర్జాతీయ చలనచిత్రోత్సవ జ్యూరీ సభ్యుడుగా పొన్నం రవిచంద్ర



స్పెయిన్ దేశంలోని బార్సిలోనా పట్టణంలో జరగనున్న 31 వ ఆల్టర్నేటివ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడుగా కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ డా.పొన్నం రవిచంద్ర ఎంపికయ్యారు. ఈ ఏడాది నవంబర్ 14 నుండి 23 వ తేది వరకు జరగనున్న ఈ చిత్రోత్సవానికి స్పెయిన్ దేశం నుండి లౌర్దేశ్ ఫెక్సియా, నార్వే దేశం నుండి విలియం సవేరేసేన్ , ఇండియా నుండి పొన్నం రవిచంద్రలను జ్యూరీ సభ్యులుగా నియమిస్తూ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ జ్యూరీ కొఆర్డినేటర్ అట్లే హూననెస్ ఈసక్సేన్ లేఖను పంపించారని ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ కార్యదర్శి బి.ఎస్. ఎస్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. డా.పొన్నం రవిచంద్ర గతంలో నంది సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుడుగా, పోర్చుగల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యుడుగా పని చేశారు.

# 'వేట్టైయాన్- ది హంటర్'

## పెద్ద హిట్ అవుతుంది- రజినీకాంత్



సూపర్‌స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టైయాన్- ది హంటర్'. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. కె.ఇ.జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. శుక్రవారం ఈ సినిమా ఆడియో వేడుకల చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో.. సూపర్‌స్టార్ రజినీ కాంత్ మాట్లాడుతూ "వేట్టైయాన్- ది హంటర్' సినిమా నిర్మాణం చేసిన లైకా ప్రొడక్షన్స్ సంస్థకి, మంజు వారియర్, రానా దగ్గుబాటి సహా ఇతర నటీనటులకు, సినిమాకు వర్క్ చేసిన టెక్నీషియన్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరికీ ధన్యవాదాలు. సాధారణంగా సినిమా హిట్ తర్వాత ఫ్లాప్ ఇస్తే హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లో ఓ టెన్షన్ ఉంటుంది. నెక్ట్స్ ఎలాగైనా హిట్ మూవీ ఇవ్వాలని అనుకుంటారు. హిట్ తర్వాత హిట్ మూవీ ఇవ్వాలనే టెన్షన్ అందరికీ ఉంటుంది. సాధారణంగా హిట్ కావాలంటే ఓ మ్యాజిక్ జరగాలి. అన్నీ అలా కుదరాలి. జైలర్ మూవీ హిట్ తర్వాత నేను కథలు విని, కొన్నాళ్లకు కథలు పెద్దగా వినటం మానేశాను. ఆ సమయంలో సౌందర్య, డైరెక్టర్ జ్ఞానవేల్‌ను కలిసింది. అప్పటికే నేను జై భీమ్ సినిమాను చూసి ఉన్నాను. సాధారణంగా మంచి సినిమాలను చూసినప్పుడు సదరు దర్శకులకు ఫోన్ చేసి మాట్లాడటం నాకు అలవాటు. కానీ ఎందుకనో జ్ఞానవేల్‌తో నేను మాట్లాడలేదు. ఆ సమయంలో సౌందర్య నా దగ్గరకు వచ్చి జ్ఞానవేల్ దగ్గర మంచి లైన్ ఉందని, వినమని నాతో చెప్పింది. అప్పుడే నాకు జ్ఞాన వేల్ డైరెక్టర్ కావటానికంటే ముందు ఓ జర్నలిస్ట్ అని తెలిసింది. ఆ పాత్రను తనెలా చేస్తాడోనని అనుకున్నాను. తను చాలా సింపుల్‌గా యాక్ట్ చేసేశాడు. ఈతరంలో తనలాంటి నటుడ్ని నేను చూడలేదు. రామానాయుడుగారి మనవడిగా రానా నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. బయటకు నార్మల్‌గా మాట్లాడుతూ కనిపించినా, కెమెరా ముందుకు రాగానే యాక్టర్‌గా ఆయన మారి పోతారు. తను చాలా మంచి యాక్టర్. బాహుబలి సహా ఎన్నో సినిమాల్లో మెప్పించిన నటుడు. అనిరుద్ గురించి నేను ప్రత్యే కంగా చెప్పనక్కర్లేదు. నా బిడ్డలాంటోడు. జ్ఞానవేల్ చాలా మంచి వ్యక్తి. తన కోసం ఈ సినిమా హిట్ కావాలని అనుకుంటు న్నాను. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని, జ్ఞానవేల్ ఇంకా గొప్ప స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాన అన్నారు.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో హీరోగా అశోక్ గల్లా



ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించింది. ప్రతిభావంతుడైన యువ నటుడు అశోక్ గల్లా కథానాయకుడిగా ప్రొడక్షన్ నెం.27 చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. సినీ ప్రముఖుల సమక్షంలో చిత్ర ప్రారంభోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. నమ్రత ఘట్టమనేని ఫస్ట్ క్లాప్ ఇవ్వగా, పద్మ గల్లా మరియు మంజుల స్వరూప్ తమ చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందజేశారు. చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ చిత్ర బృందానికి అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అశోక్ గల్లాతో పాటు 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ, 'కోట బొమ్మాళి పి.ఎస్' ఫేమ్ రాహుల్ విజయ్, శివాత్మిక ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# FLASH BACK- లేనిది ఎవరికి?



యజ్ఞం, పిల్లా నువ్వు లేని జీవితం లాంటి బ్లాక్ బస్టర్ మూవీస్ ని అందించిన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఏఎస్ రవికుమార్ చౌదరి తన నెక్ట్స్ ప్రాజెక్ట్ గా ఓ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు. ఎఎస్ రిగ్వేద చౌదరి సమర్పణలో ఆద్య ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్ పై కార్తీక్ రెడ్డి రాకాసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'FLASH BACK' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ని ఖరారు చేశారు. 'లేనిది ఎవరికి?' అనే క్యాప్షన్ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. న్యూ ఏజ్ స్టోరీతో రాబోతున్న ఈ మూవీకి ప్రముఖ టెక్నిషి యన్స్ పని చేస్తున్నారు. ప్రభాకర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తుండగా, జేబీ మ్యూజిక్ అందిస్తున్నారు. సుద్దాల అశోక్ తేజ, వరంగల్ శ్రీను లిరిక్స్ అందిస్తున్నారు.



# అందాల సోఫీ

**బాలీవుడ్ ప్రేక్షకులను తన అందంతో మెప్పిస్తున్న ముద్దుగుమ్మ సోఫి చౌదరి. కేవలం హీరోయిన్ గానే కాకుండా టీవీ షో ల ద్వార సైతం సోషి ఆకట్టుకుంటూ ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకుంటూ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకునే సోఫి చౌదరి మరోసారి అందమైన ఫోటోలను నెట్టింట షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షాట్‌లో సోఫి చౌదరి చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందాల ముద్దుగుమ్మ సోఫి చౌదరి క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది అంటూ నెటిజన్స్, ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం సోఫి సొంతం అంటూ కామెంట్స్ చేస్తున్నారు.**

మాంచెస్టర్ లో పుట్టి లండన్ లో పెరిగిన సోఫి చౌదరి బ్రిటిష్ గాయనిగా గుర్తింపు దక్కించుకుంది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో సోఫి చౌదరి చదివింది. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో ఉండటంతో పాటు హీరోయిన్ గానూ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అవ్వడం వల్ల సినిమాల్లో ఆఫర్లు వరుసగా వచ్చాయి. అయితే ఎక్కువ శాతం సోఫి ప్రత్యేక పాత్రలు, పాటల్లో మాత్రమే కనిపించింది. గాయనిగా కూడా సోఫి మంచి పేరు దక్కించుకునేందుకు ప్రయత్నించింది అనడంలో సందేహం లేదు. రివీలింగ్ బ్లౌజ్‌లో చెలరేగిన శ్రీయ! నటన, గాయిని మాత్రమే కాకుండా భరతనాట్యం లోనూ ట్రైనింగ్ తీసుకున్న కారణంగా మంచి డాన్సర్‌గా గుర్తింపు సొంతం చేసుకుంది. లండన్‌లో నాలుగు సంవత్సరాల పాటు డాన్స్ లో శిక్షణ తీసుకున్న సోఫి అంతర్జాతీయ స్థాయి వేడుకల్లో పలు సార్లు స్టేజ్ షో లు ఇవ్వడం జరిగింది. పాశ్చాత్య శాస్త్రీయ సంగీతం ను నేర్చుకోవడం ద్వారా సింగర్‌గా సైతం పలు స్టేజ్ షో లు చేసింది. భారతీయ నటిగా ఈ అమ్మడు 2005 లో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి హిందీ సినిమాల్లో నటిస్తూ అభిమానులను సొంతం చేసుకుంది, అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేయడం ద్వారా ప్రేక్షకులను మెప్పించింది. 42 ఏళ్ల సోఫి చౌదరి ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. అయినా ఇంకా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.